వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 27 డిసెంబర్ 2022

## ఆత్మహత్య చేసుకున్న దంపతులు



జమ్మలమడుగు, డిసెంబరు 26, ప్రభాతవార్త:

మైలవరం మండల యాపరాలకు చెందిన పల్లా గోవర్ధన్ (34), పల్లా వరలక్ష్మీ(32) దంపతులు. గోవర్ధన్‌కు కొంత కాలం నుంచి మానసింగా ఉన్నాడు. సోమవారం ఉదయం 8 గంటలకు మైలవరం డ్యాం వద్ద పిల్లలను ఉంచి భార్యభర్తలు ఇరువురూ దూకి ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న జమ్మలమడుగు సీఐ కొండారెడ్డి, పోలీసు సిబ్బంది ప్రత్యేక గజ ఈతగాళ్లతో గాలించి శవాలను బయటకు తీశారు. శవాలను పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మైలవరం ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## అర్జీదారులతో ఎస్పీ ముఖాముఖి



రాయచోటి రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:

స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలపై పోలీసు అధికారులు సత్వరం స్పందించి బాధితులకు న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 63 పిటీషన్లు స్వీకరించి అర్జీదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడారు. ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని ఫిర్యాదుదారులతో సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడించి సత్వరమే చట్ట పరిధిలో వారికి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. భూవివాద, సివిల్ సమస్యలను కోర్టు పరిధిలోని వివాదాలలో న్యాయపరమైన సలహాలు పొంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలపై పిటీషన్లు అంద జేశారు. చట్టపరిధిలో సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

# బిల్డింగ్ నిర్మాణ ప్రక్రియను యుద్ధప్రాతిదికన పూర్తి చేయాలి

### జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి - స్టేజ్ కన్వర్షన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ





కడప, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పేదలందరికి జగనన్న గృహ నిర్మాణ పథకం, ప్రాధాన్యత భావన నిర్మాణ పనుల ప్రక్రియను వేగవంతంగా, యుద్ధప్రాతిపదికన చేసి.. లక్ష్యాన్ని అధిగమించాలని జాయింట్ కలెక్టర్ సి.ఏం. సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో జరిగిన గృహనిర్మాణ శాఖ సమీక్షా సమావేశంలో.. జగనన్న కాలనీలు, ప్రయారిటీ బిల్డింగుల నిర్మాణ పురోగతి, మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఓటిఎస్ ప్రక్రియల యాక్షన్ ప్లాన్ తో పాటు.. అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతి తదితర అంశాలు, ఎజెండాలపై.. మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులు, హౌసింగ్ ఇంజినీర్ అధికారులతో జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ.. నేరుగా సమీక్షించారు. కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్‌తోపాటు మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, హౌసింగ్ పిడి కృష్ణయ్యలు హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమం, పౌర సేవలు, సంక్షేమ పథకాలు.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా.. ప్రతి అధికారి నిబద్ధతతో పని చేయాలన్నారు. లక్ష్య సాధన కోసం మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించి.. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా.. మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్ ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. గ్రౌండింగ్, మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి.. నిర్మాణ పలనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు సమావేశానికి వచ్చేముందు సమగ్ర నివేధికాలతో అవగాహన కలిగి అడిగిన ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానం చెప్పాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, అలసత్వం వహించే అధికారులపై.. చర్యలు తప్పవన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇంపార్టెన్స్ ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోని పనిచేయాలన్నారు. జగనన్న గృహ నిర్మాణాలలో ముఖ్యంగా విద్యుత్, నీటి సరఫరాకు సదుపాయాలను సమకూర్చాలన్నారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపిస్తూ.. ప్రతి అంశాన్ని ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ప్రాధాన్యతా భవన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తి చేయాలన్నారు. ప్రయారిటీ బిల్డింగ్స్ కు సంబంధించి.. పురోగతిలో వెనకబాటులో ఉన్న, ఇప్పటికీ బేస్ మెంట్ కూడా జరగని గ్రామాల్లో.. పంచాయితీరాజ్ శాఖ డీఈలు, ఈఈలు, ఏఈలు ఎం.ఎస్.ఓ.లు ఆయా గ్రామాల్లో జరుగుతున్న గృహనిర్మాణ పనులను అక్కడే బస చేసి నిర్మాణ దశలోకి తీసుకురావాలని ఆదేశించారు. అన్ని నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు... ఈ వారం చివరిలోగా... సచివాలయాల పరిధిలో ప్రయారిటీ బిల్డింగ్స్ గ్రౌండింగ్ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ,బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, వెంకట రమణ, శ్రీనివాసులు, వెంకటేష్ లు, హౌసింగ్ పిడి కృష్ణయ్యతో పాటు.. అనుబంధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

## విభిన్న ప్రతిభావంతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రభుత్వం కృషి

### -దివ్యాంగులకు చెక్కులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్



రాయచోటి.డిసెంబర్ 26 ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి వారు ఆర్థికంగా ముందుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో దివ్యాంగులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులలో ఆత్మస్థైర్యాఇన్న నింపి వారి కాళ్లమీద వాళ్లు నిలబడే విధంగా ప్రభుత్వం వివిధ రకాలైన బ్యాంక్ రుణాలు అందజేస్తూ దివ్యాంగులకు చేయూతనందిస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రుణాలను ఇతర అవసరాలకు ఉపయోగించకుండా ఏ అవసరం కోసం తీసుకున్నారో వాటికి మాత్రమే ఖర్చు చేయాలన్నారు. నేషనల్ హ్యాండ్ క్యాప్డ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌ఎఫ్‌డిసి) ద్వారా పీలేరు మండలం, రేగుల్లు గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీకి 5 లక్షలు, పీలేరు మండలం ఎనుములవారిపల్లికి చెందిన వై.మహేశ్వర్‌రెడ్డికి 5లక్షల రూపాయలు చెక్కులను పాడి పరిశ్రమ కొరకు జిల్లా కలెక్టర్ చెక్కులు అందజేశారు.

## ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

### -స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ : ధీరజ్‌రెడ్డి




రాయచోటి.డిసెంబర్ 26 ప్రభాతవార్త

ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ధీరజ్‌రెడ్డి అన్నారు. రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మత్తుపదార్థాలకు వినియోగానికి వ్యతిరేఖంగా ఎస్ఎస్ఎస్ విభాగం ఆద్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన ధీరజ్‌రెడ్డి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ కొకైన్, హెరాయిన్, గుట్కా, పొగాకు, ఆల్కాహాల్ వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన అనారోగ్యానికి గురై బరువు తగ్గడం, ఆందోళనకు గురి కావడం, ఏకాగ్రత కోల్పోవడం, ఆకలి మందగించడం వంటి దుష్ప్రభావాలకు గురి అవుతారని వివరించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారి కేంద్ర నాడి మండల వ్యవస్థ అదుపుతప్పి అనారోగ్యానికి గురై ఆర్తికంగా, మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురై క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు బలవుతారని వివరించారు. కావున యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వలన రోడ్డు ప్రమాదాలు, క్షణికావేశంలో తీసుకునే ప్రమాదకర నిర్ణయాలు వంటి వాటి వలన యువత భవిష్యత్తు ప్రమాదకరంగా మారుతుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత మత్తుపదార్థాలు వినియోగానికి వ్యతిరేఖంగా ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాల వినియోగ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మరియు వీటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలలోకి తీసుకెళ్లి చైతన్యం కలిగించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజి, వివిధ విభాగాధిపతులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్



ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 26, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు నరం సంజీవనగర్‌కు చెందిన కొర్రపాటి పెద్ద కొండయ్య అలియాస్ కొండయ్య తన భార్య పుల్లక్క (40)ని ఈనెల 23న హత్య చేశాడు. తన భార్యపై అనుమానంతో రోకలి బండతో కొట్టి దారుణంగా హత్య చేశాడు. మృతిరాలి తమ్ముడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ప్రొద్దుటూరు టుటౌన్ సీఐ ఇబ్రహీం తన సిబ్బందితో గాలింపు చేపట్టి హౌసింగ్ బోర్డు పెద్దమ్మ చెట్టు వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో ముద్దాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ బాబాఫకృద్దీన్‌ను ఇన్‌స్పెక్టర్ ఇబ్రహీం అభినందించారు.

## కోవిడ్-19 నేపద్యంలో ఆస్పత్రులలో వైద్యం అందించేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలి

### -ఎలాంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కోవడానికి సిద్దంగా ఉండాలి

### -వైద్యాధికారులను ఆదేశించిన కలెక్టర్ గిరీషా పిఎస్





రాయచోటి.డిసెంబర్ 26 ప్రభాతవార్త

కోవిడ్-19 విజృంబిస్తున్న నేపద్యంలో ఆస్పత్రులలో వైద్యం అందించేందుక పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుని ఎలాంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేలా సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లో మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కోవిడ్ పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలుపై వైద్య సిబ్బందితో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని, కోవిడ్ నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. కోవిడ్ రోగుల అడ్మిషన్స్ పెరిగితే బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు సరిపడినన్ని ఐసియు బెడ్స్, నాన్ ఐసియు బెడ్స్ ఏర్పాటు తదితర అంశాలన్ని యాక్షన్ ప్లాన్ ప్రకారం సిద్దం చేసుకోవాలని డిసిహెచ్ఎస్ డా.చంద్రశేఖర్ ను జిల్లా కలెక్టర్ దేశించారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ఎన్ని పిఎస్ఏ ప్లాంట్‌లు ఉన్నాయి, పిఎస్ఏ ప్లాంట్‌లు సిద్దంగా ఉన్నాయా లేదా ఒకసారి చెక్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మాస్క్‌లు, శానిటైజర్‌లు, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌లు డిటైప్ సిలెండర్‌లు, మందులు తగినన్ని నిల్వ ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నేటి నుంచి మాక్ డ్రిల్ నిర్వహించాలని, ఏమైనా లేకపోతే వాటిని సమకూర్చుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెండు మూడు రోజుల్లో ప్రాపర్‌గా అరేంజ్‌మెంట్స్ చేయాలన్నారు. సమావేశంలో డిఎంహెచ్‌వో డా.కొండయ్య, డిప్యూటి డిఎంహెచ్‌వోలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల



సమీక్షా సమావేశంలో పథకాల గురించి మాట్లాడుతున్న ఎంపి మిధున్‌రెడ్డి.

గుర్రంకొండ, డిశెంబర్ 26, ప్రభాతవార్త

సచివాలయ ఉద్యోగులు సంక్షేమ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అధికారులు పనితీరు, సంక్షేమ పథకాలు అమలుపై, అధికారులు, గ్రామనాయకులుతో సమీక్ష నిర్వహించారు. ఎంపి, ఎంఎల్ఏలకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు మాట్లాడుతూ గ్రామాలలో అత్యవసర పనులైన డ్రైనేజీలు, మారుమూల ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు, ప్రజలకు అవసరమైన ప్రతి పనులను గుర్తించి పనులు చేయించాలని సూచించారు. అమ్మఒడి, కొత్త రేషన్ కార్డులు, రైతు బంధు, జగనన్న కాలనీలు, వంటివి అర్హులైనవారికి రాకుంటే వారిని గుర్తించి రిమార్కులను సరిచేయాలన్నారు. వారికి కారు, ట్యాక్సులు, భూమి లేకున్నా ఉన్నట్లు చూపించడం వంటివి వుంటే వాటిని సరిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సంక్షేమ పథకం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలన్నారు. జగనన్న కాలనీలు త్వరితగతిన పూర్తి చేసేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. బిల్లులలో కూడా జాప్యం లేకుండా లబ్దిదారులు ఇబ్బందులు పడకుండా సమస్యలు తమ దృష్టికి రాకుండా చూడాలన్నారు. గుర్రంకొండకు మాడల్ స్కూల్, స్టేడియంను, వికలాంగులకు భవన సముదాయాన్ని కల్గించాలని ఎంపిపి యోగేంద్ర కోరగా అందుకు ఎంపి సానుకూలంగా స్పందించారు. ఆర్టీసి బస్టాండు పనులు జరుగుతున్నాయన్నారు. మండలంలో సమస్యలు, పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయం ముందు ప్రజలు పెద్ద ఎత్తున అర్జీలు తేవడంతో వాటిని తీసుకొని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎంఐసిడైరెక్టర్ హరీష్‌రెడ్డి, మాజీ ఎంపిపి నక్కా చంద్రశేకర్, సర్పంచ్ జమీర్‌అలీఖాన్, ఎంపిటిసి ఖధీర్, మండల ఆర్‌బికె అధ్యక్షులు జయచంద్రారెడ్డి, సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రారెడ్డి, నాగరాజ, రమన, యస్‌వి.రమన, నల్లకాసుల శేకర్, తరిగొండ సురేష్, సుధాకర్, జిల్లా టెలికాం సభ్యులు శేషాద్రినాయుడు, ఆదినారాయన, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట ఎస్ఇబి కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా అడిషన్ ఎస్‌పి రాజ్‌కమల్



రాజంపేట అర్బన్, డిసెంబరు 26 ప్రభాతవార్త

రాజంపేట ఎస్ఇబి కార్యాలయాన్ని జిల్లా అడిషనల్ ఎస్‌పి విబి రాజ్‌కమల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయంలో నిందితుల నుంచి స్వాధీనం చేసుకొన్న వాహనాలను పరిశీలించారు. సీజ్ చేసిన గంజాయిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీహరిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : ఆర్‌డిఓ



మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త:

స్పందనాలో వచ్చే సమస్యల పరిష్కా రానికి సత్వరం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్పందనా కార్య క్రమంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై ఆర్డీఓకు అర్జీలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే స్పందనా కార్యక్రమంలో ప్రజలు విన్న వించే సమస్యలను గడువులోపు పరిష్కరించడం జరుగుతుందన్నారు. అర్జీదా రులు అర్జీతో పాటు ఆధార్‌కార్డును జత చేయాలన్నారు. అర్హులుగా ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు అందకుంటే విచారణ జరిపి పథకాలు అందేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులుగా ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. స్పందనాలో వచ్చిన సమస్యలను ఆయా మండల అధి కారుల దృష్టికి తీసుకెళ్ళి వెంటనే పరి ష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## పంట పొలాలకు వెళ్లాలంటే నరకం చూడాల్సిందే

### - జీవీ పురం దళితులు - రోడ్డుకు మరమ్మతులు చేయండంటున్న దళిత రైతులు

ఓబులవారిపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త:

తరాలు మారినా దళితుల జీవితాల్లో వెలుగులు కానరావడం లేదని చెప్పకనే జీవీ పురం దళిత గ్రామాల పంట పొలాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. దళితుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రగల్భాలు పలుకుతున్నా నాయకులు ఈ రోడ్డును చూసైనా స్పందించి రోడ్డు మరమ్మతు చేపట్టాలని దళిత రైతులు కోరుతున్నారు. వర్షం వస్తే ఈ రోడ్డుపై పంట పొలాలకు వెళ్లాలంటటే తల ప్రాణం తోకకు రావడం, నరకం చూడడం తప్పదని పలువురు రైతులు వాపోతున్నారు. ద్విచక్రవాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గతంలో కొందరు కాంట్రాక్టర్లు మొక్కుబడిగా బంక మట్టిని తోలి కొంత మరమ్మతులు చేపట్టారని ప్రస్తుత వర్షాకాలంలో సుద్ద లారీలు ఈ రోడ్డుపైనే మార్కెట్ రవాణా సాగించడంతో రోడ్డు బురదమయంతో చెల్లాచెదురై రోడ్డున వాహనాలు వెళ్తు జారి పడి కింద పడి గాయాలపాలైన సంఘటనలూ లేకపోలేదు. సంబంధిత ఉన్నతాధికారులు, ఎంపీ ఎమ్మెల్యే నిధులతో ఈ రోడ్డుపై కంకర మట్టితో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి దళిత రైతుల ఇబ్బందులు లేకుండా పంట పొలాల్లో పండిన పంట మార్కెట్‌కు వెళ్లేలా రోడ్డుకు మరమ్మతులు చేయాలని జీవీ పురం దళిత గ్రామస్థులు, చెంచువారిపల్లె ప్రజలు పలువురు రైతులు కోరుతున్నారు.

## వైకాపా పాలనలో అన్ని రంగాల ప్రజలకు తప్పని ఇబ్బందులు

### - ఇదేంఖర్మ రాష్టానికి కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటెక్ రవి



పులివెందుల, డిసెంబరు 26, ప్రభాతవార్త :

రాష్ట్రంలో వైకాపా పాలనలో అన్నిరంగాల ప్రజలకు ఇబ్బందులు తప్ప దం లేదని ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. సింహాద్రిపురం మండలంలోని గురిజా లలో సోమవారం నిర్వహించిన ఇదేంఖర్మ రాష్టానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు బీటెక్ రవి వెళ్లి ఇసుక మాఫియా, కరెంటు బిల్లులు, ఇతర ఇబ్బందుల గురించి వివరించారు. తెదేపా ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరాలు సేకరించి పార్టీ నిర్దేశించిన ఫోన్ నంబర్ 9261292612కు మిస్డ్ కాల్ ఇవ్వాలని, తెదేపాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనరు మాఎడ్డి జోగిరెడ్డి, సీని యర్ నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, కందుల ఓబుళరెడ్డి, రామచంద్రా రెడ్డి, వాసుదేవరెడ్డి, మురళియాదవ్, నాగార్జున, శుభరెడ్డి, గోపాల్‌రెడ్డి, సుదర్శ న్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రామశేఖర్‌రెడ్డి, చిలకల మహేష్, అం జన్న, డిష్ మహేష్, రమేష్‌రెడ్డి, సాదక్, శ్రీపతి, తెదేపా రాష్ట్ర మైనార్టి అధికార ప్రతినిధి మహబూబ్‌బాషా, స్టేట్ లీగల్ సెల్ కార్యదర్శి పేర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాశీంవలి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద ఘటికలో అంగన్వాడి కేంద్రం

### నాగిరెడ్డిపల్లె అంగన్వాడి-3 వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఎటువంటి ప్రహరీ లేకుండా నిర్మించిన అధికారులు

### స్కూలు వద్దనే చెత్తా చెదారం



నందలూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రాథమిక విద్య 1 నుంచి 3 వరకు అంగన్వాడి సెంటర్లల్లోనే పిల్లలకు పాఠాలు బోదించాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి విధితమే. నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలోని అంగన్వాడి-3 పరిస్థితి దీనికి భిన్నంగా ఉండడం ఆశ్చర్యానికి లోను చేస్తుంది. పక్కా బిల్డింగ్‌లో అంగన్వాడి సెంటర్ ఉన్నప్పటికి ఎటువంటి మౌళిక వసతులు లేవు. పిల్లలు తాగేందుకు మంచినీరు కాని, మరుగుదొడ్లు కాని లేకపోవడం చాలా బాధాకరం. ప్రధాన రహదారి పాటూరుకు వెళ్లే మార్గమద్యంలో నాగిరెడ్డిపల్లె నడిబొడ్డున ఉన్న ఈ అంగన్వాడి కేంద్రం ఉంది. అంగన్వాడి సెంటర్‌కు వెళ్లేదారిలో ట్రాన్స్ ఫార్మర్‌కు ఎటువంటి కంచె లేకుండా వేసిన అధికారులు ఎన్ని విన్నపాలు చేసినప్పటికి దానికి రక్షణ కవచం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అలాగే స్కూల్ కాంపౌండ్‌లోనే చెత్త గుట్టలు గుట్టలుగా వేయడం వల్ల దోమలు విపరీతంగా మసులుతున్నాయి. దీనివల్ల తల్లిదండ్రులు అంగన్వాడి సెంటర్‌కు పిల్లలను పంపించాలంటే భయపడుతున్నారు. మండలంలో 27 అంగన్వాడి సెంటర్‌లు ఉంటే కొన్ని సెంటర్లల్లో సొంత బిల్లింగ్‌లే లేవు. అద్దె బిల్డింగ్‌లో ఉన్న అంగన్వాడి సెంటర్లకు ఆరు నెలలకోసారి, సంవత్సరానికి ఒకసారి అద్దె చెల్లింపులు చేస్తున్నారు. దీంతో అద్దె భవనాల్లో ఉన్న అంగన్వాడి సెంటర్‌లో భవన యజమానుల నుండి అద్దె చెల్లించాలని ఒత్తిడులు వస్తున్నప్పటికి సమాచారిన్ని అధికారులకు చేరవేసినా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ప్రాథమిక విద్యే విద్యార్థుల్లో పునాదులు వేస్తాయని, అటువంటి విద్య అందించే అంగన్వాడి సెంటర్‌లు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. దీనిపై పర్యవేక్షించే అధికారులు ఆ సమస్యలు పరిష్కరించే స్థాయి పై అధికారులదని, వారికి అర్జీలు పంపే వరకే మా బాధ్యతని, వాటిని పరిశీలించి పరిష్కరించే బాధ్యత పై అధికారులదని చేతులు దులుపుకొంటున్నారు. దీనిపై అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

పులివెందుల, డిసెంబరు 26, ప్రభాతవార్త :



పులివెందులలోని కోతిసమాధి వద్ద సోమవారం లింగాల మండలం కోమన్నూతలకు చెందిన కె.లక్ష్మిరెడ్డి(46) అనే వ్యక్తి సోమవారం తెల్లవారు జామున విషద్రావణం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతను కోమన్నూతలలో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. లక్ష్మిరెడ్డి గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, చికిత్స చేయిస్తున్నా ఫలితం లేకపోవడంతో మానసికంగా కుంగి పోయేవాడని, ఆదివారం కూడా ఛాతిలో నొప్పి ఉండటంతో పులివెందులకు వచ్చి రాత్రి తిరిగి ఇంటికి రాలేదని మృతుని భార్య తెలిపినట్లు ఎస్ఐ చిరంజీవి చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

# ఆదిత్య కళాశాలలో ఎన్ఎస్ఎస్ క్యాంపు

మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



మదనపల్లె రూరల్ మండలం వలస పల్లె వద్ద పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంపై పుంగనూరు మండలం ఒంటిమిట్టపల్లెలో నిర్వహించారు. ఈ గ్రామాన్ని ఎన్ఎస్ఎస్ క్యాంపుచే దత్తత తీసుకోని శుభ్రత, పరిశుభ్రతపై సమస్యలను తెలుసుకొన్నారు. వాటి పరిష్కారం చేసే దశలో పయనిస్తున్నారు. ఈ కార్యక్రమం ఏడురోజులు పాటు జరుగుతుందని మొదటిరోజు గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి సమస్యలపై అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వపథకాలు అందుతున్నాయా లేదా అన్న విషయాలనుకూడా ఆరా తీశారు. స్కూల్ ఆవరణం లో మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెకటర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ఎన్ఎస్ఎస్క్యాంపు అధికారి అరుణ్కుమార్, హెచ్ఓడిలు, అసిస్టెంట్ ప్రొపెసర్లు, లోకేష్, మునికుమార్, బిటెక్ ద్వితీయ, మూడవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగళ్ళులో ఉచిత గుండె వైద్యశిబిరం

కురబలకోట, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



మండలంలోని అంగళ్ళులోని ఆర్ఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఉచిత గుండె వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు భారతీయ అంబేద్కర్యువసేన జిల్లా కన్వీనర్ ముత్యాలమోహన్ తెలిపారు. సోమవారం ఆయన అంబేద్కర్సేన కార్యకర్తలతో కలసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగుళూరులోని నారా యణ హృదయాలయ ఆసుపత్రి గుండె వైద్య ప్రముఖ వైద్యనిపుణులు మంజు నాథ్ బాబు ఈ శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆవుపై పెద్దపులి పంజా

## భయం..భయంగా కురిజల గ్రామస్థులు

రామసముద్రం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



రామసముద్రం మండలం కురిజల పంచాయితీలో పెద్దపులి తిరుగుతుండడంతో ఆ గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. మండలంలోని కురిజల పంచాయితీకి చెందిన దొడ్డిపల్లె గ్రామానికి చెందిన కారంగి చౌడప్ప అనే రైతుకు రెండు పాడిఆవులు కలవు. ఇందులో ఒక ఆవును పెద్దపులి అడవిలోకి లాక్కెళ్ళి చంపేసింది. కురిజల గ్రామం దొడ్డిపల్లెలో సుమారు 40కుటుంబాలు జీవిస్తున్నారు. ఈ దొడ్డిపల్లెకు మూడువైపులా అటవీప్రాంతం ఉంది. ఆదివారం క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకొని ఆనందంగా గడిపారు. పండుగరోజు అర్థరాత్రి సమయంలో గ్రామం లోని రైతులు అందరూ గాడనిద్రలో ఉండగా చౌడప్పకు చెందిన ఆవును హఠాత్తు గా చడిచప్పుడు లేకుండా అడవి ప్రాంతంలోకి లాక్కెళ్ళి చంపేసింది. సోమవారం ఉదయం రైతు లేచి పాడిఆవు కనిపించకపోవడంతో గ్రామమంతా వెతికారు. చివరకు పెద్దపులి ఆవును లాక్కెళ్ళేటప్పుడు పడిన అడుగులు ఆధారంగా వెతుకుతూ వెళ్లితే అడివిలో ఆవు చందరవందరగా పడిఉండడాన్ని గమనించారు. దీంతో గ్రామప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కు..బిక్కుమంటూ భయపడుతున్నారు. ఫారెస్టు అధికారులు పులిని బంధించాలని గ్రామప్రజలు కోరుకుంటున్నారు.

# మర్రికుంటపల్లెలో పారిశుధ్య కార్యక్రమం

కలికిరి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో కలెక్టర్ గిరీషా ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ముళ్ళకంపలు, పిచ్చిమొక్కలు, మురుగునీటి కాలువల శుభ్రం చేశారు. పేడ దిబ్బలు తొలగించి సున్నం, బ్లీచింగ్ మిశ్రమాన్ని స్ప్రే చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ రెడ్డిరామ్ మాట్లాడుతూ ప్రజలు అంటురోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు వర్షపునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి పరిసరా లను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహనకల్పించారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాలలో ప్రజలు జ్వరాలబారిన పడకుండా ముందుజాగ్రత్త చర్యగా పరిసరాలు శుభ్రం చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

# నైపుణ్యం పెంచేందుకే శిక్షణా కార్యక్రమాలు

కలికిరి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకంలో పనిచేసే సిబ్బందికి పథకంలో నైపుణ్యత పెంచేందుకే జిల్లాలో ఉపాధి సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు చేపడు తున్న డ్వామా పీడి ఎన్సి.మద్దిలేటి అన్నారు. సోమవారం కలికిరి సిఎల్ఆర్సి భవనంలో జిల్లాలోని 23 మండలాల ఉపాధి సిబ్బందికి ఉపాధిహామీ పథకంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఉండాలంటే ఉపాధి సిబ్బందికి శిక్షణ అవసరం అన్నారు. శిక్షణలో ఉపాధిహామీ పథకం నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి పీడి విఫలంగా వివరించారు. ఉపాధి హామీ పథకం నిధులు, నేషనల్ మొబైల్ మానటరింగ్ సిస్టం, సుపరిపాలన, క్వాలిటీ కంట్రోల్ ఎస్టిమేషన్లు వేసే నిర్వహణపైన ఉపాధి సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపిడిలు, ఏపిఓలు, ఉపాధిహామీ పథకం కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వక కలయిక

కడప వైద్య విభాగం, డిసెంబరు 26, ప్రభాతవార్త:



రాష్ట్ర అధికార భాష ఛైర్మన్ విజయబాబను వైవీయూ వారు బహుకరించిన గజ్జల మల్లారెడ్డి జీవిత సాఫల్య పురస్కారాన్ని సోమవారం పొందిన సందర్భంగా మర్యాద పూర్వకంగా రైతు రాజ్యం పార్టీ ఏపీ అధ్యక్షులు బొగ్గుల గుర్రప్ప నాయుడు కడప అతిథి గృహంలో ఆయనను కలిసి తెలుగు భాషను భావితరాల వారు ఉపయోగించే విధంగా తెలుగు భాష ప్రావీణ్యతను ప్రజల్లో పెంచాలన్నారు.

# జగన్రెడ్డి పాలనతో విసిగిన ప్రజలు : టిడిపి

కడప వైద్య విభాగం, డిసెంబరు 26, ప్రభాతవార్త:



జగన్రెడ్డి పాలనతో ప్రజలు విసిగి వేశారి పోయారని తెదేపా నియోజకవర్గ ఇన్ఛార్జి వీఎస్.అమీర్బాబు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, తెదేపా నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, రైతు నాయకుడు లక్ష్మిరెడ్డి అన్నారు. వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న తీరుపై వ్యాపారస్థుడికి, ప్రజలు నానా తిప్పలు పడుతున్నారని వారందరికి అండగా తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని బాదుడే బాదుడు ప్రజల మీద వ్యాపారస్థుడిపై వీర బాదుడు అని మైనార్టీల దళితులు బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ వైసీపీకి చిత్తశుద్ధి లేదు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు ఇవ్వకుండా పూర్తి స్థాయిలో వివక్షత చూపిన వైసీపీకి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకుడు జిలానీబాషా, తెదేపా టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, వార్డ్ ఇన్ఛార్జి గౌస్పీర్, షేక్ షబ్బీర్, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, రాష్ట్ర నాయకులు కొమ్మలపాటి సుబ్బరాయుడు నగర తెలుగు యువత అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, బుర్రి రెడ్డయ్య యాదవ్, ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, వారక్డు ఇన్ఛార్జిలు వరదా కిరణ్, టీడీపీ పార్లమెంట్ పార్లమెంటు కార్యదర్శి సుధాకర్ యాదవ్, మహ్మద్ అలీ కరీముల్లా, అమీర్, ఓబులరెడ్డి పాల్గొన్నారు.

# టీడీ జనార్ధన్ను కలిసిన ప్రముఖులు

కడప వైద్య విభాగం, డిసెంబరు 26, ప్రభాతవార్త:



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం టీడీపీ నాయకులు టీడీ జనార్ధన్రెడ్డిని ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం

జమ్మలమడుగు, డిసెంబరు 26, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలో రాజీవ్ నగర కాలనీలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మూలె సుధీర్రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. పలువురు సమస్యలను ఆయన దృష్టికి తేవడంతో వెంటనే స్పందించి అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గూడెం చెరువు సర్పంచ్ రమణ, వైసీపీ కార్యకర్త నాగేశ్వర్రెడ్డి పాల్గొన్నారు.

# గండికోటలో ఢిల్లీ హైకోర్టు జడ్జీ తల్వంత్సింగ్

జమ్మలమడుగు, డిసెంబరు 26, ప్రభాతవార్త:



గండికోటలో ఢిల్లీ హైకోర్టు జస్టీస్ తల్వంత్ సింగ్ రావడంతో సోమవారం మర్యాదపూర్వకంగా జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ షేక్ బాబా ఫక్రుద్దీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి పాలాజజీ రవి కుమార్, అర్బన్ సీఐ సదాశివయ్య, న్యాయవాది జయన్న, కోర్టు సిబ్బంది న్యాయవాదులు ఆయనకు ఆహ్వానం పలికారు.

# సమన్వయంతో పని చేసి లక్ష్యాలు సాధించాలి

దువ్వూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:



మండలంలో పనిచేసే ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేసి నిర్దేశం చిన లక్ష్యాలను పూర్తి చేయాలని అడా వైస్ఛైర్మన్ మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి పక్కా గృహా లను త్వరగా నిర్మించుకునేలా చైతన్యం చేయాలన్నాంగ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్క్లినిక్, డిజిటల్ లైబ్రరీ పనులు పూర్తి చేయాలన్నారు. మండలంలో దువ్వూరు-1, క్రిష్ణంపల్లె, పెద్దజొన్న వరం, చల్లబసాయపల్లె గ్రామ సచివాలయాలు పూర్తి కాలేదని వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చే నిధులతో చేపట్టే పనులు పూర్తి చేయాలన్నారు. స్పందనలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన రిజర్వేషన్లను 80శాతం పెంచాలని కోరుతూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో తహసీ ల్దారు రమా కుమారి, ఎంపీడీవో జగదీశ్వర్రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలి

దువ్వూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:



మండలంలోని గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని మైదుకూరు రూరల్ సీఐ నరేంద్రరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్లో సచి వాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా, ఎక్క డైనా భార్యాభర్తలు, చిన్న చిన్న సమస్యలున్న వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. మట్కా, గ్యాంబ్లింగ్, గుట్కా వంటి వాటిపై నిఘా ఉంచాలని, ఏవైనా జరిగితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాఘవేంద్రారెడ్డి, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# ఆరు మంది జూదరులు అరెస్ట్

దువ్వూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో సోమవారం జూదం ఆడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.4100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ముందుగా రాబడిన మాచారం మేరకు దాడులు చేసి ఆరుగురిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

# ప్రవాసాంధ్ర రెడ్డీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాయని మహేశ్వర్రెడ్డి

కడప కార్పొరేషన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:



ప్రవాసాంధ్ర రెడ్డీస్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా నాయని మహేశ్వర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మాజీ అధ్యక్షులు వత్తలూరు పాపన్న గారి రామ చంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కువైట్ దేశంలో ప్రవాసాంధ్రులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి పాటు పడినట్లు తెలిపారు. ప్రవాసాంధ్రులకు వెన్నంటే ఉండి వారి ఇబ్బందులను తెలుసుకొని పరిష్కరిస్తామని కూడా చెప్పారు. నాయని మహేశ్వర్ రెడ్డిని ఎన్నుకోవడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో ప్రవాసాంధ్ర రెడ్డి అసోసియేషన్ వ్యవస్థాపకులు ఓబులపు శంకర్రెడ్డి, కువైట్ కన్వీనర్ ముమ్మడి బాల్రెడ్డి, మాజీ గౌరవ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు, మాజీ ఉపాధ్యక్షులు, బోర్డు కార్యవర్గ సభ్యులు, మెంబర్షిప్లు పాల్గొన్నారు.

# కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కమిషనర్కు వినతి

కడప కార్పొరేషన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:

బాబానగర్, అంగడివీధిలో 20 సెంట్లు స్కూల్స్ స్థలంలో కొంత మంది కబ్జాకు పాల్పడుతున్నారని సేవా భారతి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పొలిచెర్ల వెంకట నారయ్య పేర్కొన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని కోరుతూ సోమవారం కడప నగరపాలక సంస్థలో జరిగిన స్పందనలో కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్కు వినతి పత్రం అందించారు. న్యాయం చేయాల్సింది గా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నారయ్య మాట్లాడుతూ ఈ విషయమై కలెక్టర్, జిల్లా ఎస్పీలకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇప్పుడు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. 30 ఏళ్లుగా అంగడివీధిలో 20 సెంట్లు స్థలంలో స్కూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల కొంత మంది ఆ స్థలంలో పునా దులు కూడా తీశారన్నారు. అడ్డుకుంటే బెదిరింపులకు పాల్పడ్డారని బాధను వ్యక్తం చేశారు. వీరిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడుకున్నారు.

# ప్రభుత్వ ప్రోత్సాహకాలతో యువతకు ఉపాధి

పీలేరు, డిసెంబరు 26 ప్రభాతవార్తః



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిం చే సబ్సిడీ, ముద్ర రుణాల సాయంతో యువత ఉపాధి రంగాల్లో రాణించాలని పీలేరులోని ఇండియన్ బ్యాంకు మేనేజరు విశ్వనాథ్ తెలిపారు. పీలేరు యల్లమంద క్రాసులో అమీర్, కరీముల్లా ఇద్దరు యువకులు ముద్ర రుణాల సాయంతో ఏర్పాటు చేసిన బయోడీగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచుల తయారీ యూనిట్ను సోమ వారం విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం సబ్సిడీ మొత్తం కోసం ఆశించకుండా మొత్తం యూనిట్ను నెలకొల్పి దానిని విజయ వంతంగా నిర్వహిస్తే తాము అభివృద్ధి చెందడమే కాకుండా మరో పది మందికి ఉపాధి కల్పించినవారం అవుతామన్నారు. పీలేరు మండలంలో ఇప్పటికే ముద్రా పథకం ద్వారా 20 యూనిట్లు మంజూర చేశామన్నారు. అంకిత భావం, సహేతుకమైన ప్రాజెక్టులతో ముందుకు వస్తే విరివిగా యువతకు రుణాలు అంది స్తామని బ్యాంకు మేనేజరు తెలిపారు. మండలంలోని 140 స్వయం సహాయక సంఘాలకు రూ.7కోట్లు మేర రుణాలు మంజూరు చేశామన్నారు. 555 రోజులకు తమ బ్యాంకులో ఫిక్సెడ్ డిపాజిట్ చేసే వారికి అత్యధికంగా 7 శాతం, సీనియర్ సిటిజన్కు 7.15 శాతం వడ్డీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన యూనిట్లోని యంత్రాలను ప్రారంభించారు. కార్య క్రమంలో అమీర్ కుమారులు హుమయూన్, తోహిద్ కరీముల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# సంయుక్త విజేతలుగా మదనపల్లె జీవీఎస్సీఎస్ జట్లు

వాల్మీకిపురం, డిసెంబరు 26 ప్రభాతవార్తః



స్థానిక జీవిఎస్సీ ఎస్ క్రికెట్ క్రీడా మైదానంలో మూడు రోజులుగా జరుగు తున్న లెజెండ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఫైనల్స్ కు మన జట్టు, జీవీఎస్సీఎస్ జట్టు వెళ్లాయి. ఆదివారం వర్షం కారణంగా ఫైనల్ జరగకపోవడంతో ప్రీమియర్ లీగ్ క్రికెట్ కప్ సంయుక్త విజేతలుగా మదనపల్లె జీవీఎస్సీఎస్ జట్లను ప్రకటించారు. కార్యక్రమానికి సీనియర్ క్రికెట్ క్రీడాకారులు ఏపీ సాధత్ కౌన్సిల్ అధ్యక్షులు నూరుబాబు హాజరైన విజేత జట్లుకు క్రికెట్ కప్పును అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీనియర్ క్రాడాకారులకు క్రికెట్ పోటీలను నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఏటా రెండు సీజన్లు పోటీలు నిర్వ హించాలని సీజన్-1 అయిపోనందువలన మరో ఆరు నెలల తరువాత సీజన్- 2 పోటీలు నిర్వహించడం వలన యువతలో క్రీడా స్ఫూర్తి నిండుకుం టుందని స్పష్టం చేశారు. కార్య క్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు శ్రీధర్, సునీల్, షహిద్, భరత్ శ్రీకాంత్, లాలా క్యాంపు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాల రాత పరీక్షకు ఉచిత శిక్షణ

వాల్మీకిపురం, డిసెంబరు 26 ప్రభాతవార్తః

కానిస్టేబుల్ ఉద్యోగాల రాత పరీక్షలకు సంబంధించి స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో నిరుద్యోగయువతకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కష్ణమూర్తి సోమవారం తెలిపారు. ఈనెల 26 నుంచి జనవరి 21వ తేదీ వరకు ఈశిక్షణ ఉచితంగా కొనసాగిస్తామన్నారు. వివరాలకు 9440080402ను సంప్రదించాలని కోరారు. పోలీసు పరీక్షలకు హాజరయ్యే యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గ్రామాలలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్టు కార్యక్రమం

వాల్మీకిపురం, డిసెంబరు 26 ప్రభాతవార్తః



ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్టు కార్యక్రమం కింద వైద్యసేవలు అందించి తప్పనిసరిగా పరిస్థితులలో రోగిని సమీప ఆసుపత్రులలో రోగిని సమీప ఆసుపత్రులకు రెఫర్ ఏయాలని డిప్యూటీ డీఎం హెచ్ఓ డాక్టర్ లక్ష్మీ అన్నారు. సోమవారం మండలంలోని వడ్డిపల్లెలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్టును ఆమె ఆకస్మికంగా తనిఖీచేసి రిజిస్టరు ను పరిశీలించి గ్రామస్తులకు పంపిణీ చేస్తున్న మందుల వివరాలను పరిశీలిం చారు. వైద్యసిబ్బందిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ లెప్రసీ సర్వే మరియు టీబీ సస్పెక్టును ప్రతిరోజు పంపాలని ప్రతి మాసం ప్యామిలీ ఫిజీషియన్ కార్య క్రమంలో భాగంగా గర్భిణీలను పరిశీలించి ఐఫా మందులను పంపిణీ చేయా లన్నారు. ఆరోగ్యశ్రీ పథకం లబ్దిదారులకు సంబంధించి హెమ్విజిట్ చేయా లని సూచించారు. కార్య క్రమంలో వైద్యులు నయూమ్, మణిభూషన్, శ్రీని వాసులు, సత్యనారాయణ, మురళి, నాగిరెడ్డి, మౌనిక ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు ట్యాబులు సద్వినియోగం చేసుకోండి

పీలేరు, డిసెంబరు 26 ప్రభాతవార్తః



సీఎం వైఎస్ జగన్ మోహన్రెడ్డి విద్యార్థులకు అంద జేస్తున్న ట్యాబులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మేళ్ల చెరువు, తలపుల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 64 మందికి ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి ముందు చూపుతో పేద విద్యార్తులకు ఉన్నత చదువులు కోసం ఉపయోగకరంగా ఉంటాయన్న ఉద్దేశ్యంతో ట్యాబులు పంపిణీ చేశారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సచివాలయాలలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు అంద జేయాలని కోరారు. గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దస్టికి తీసుకు వస్తే సమస్యలను పరిష్కరిస్తారన్నారు. కార్య క్రమంలో ఎంపీపీ కంభం సతీష్రెడ్డి, మండల కన్వీనర్ జగన్మోహన్రెడ్డి , సర్పంచిలు కొండయ్య, మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీలు కిరణ్ కుమార్ నాయుడు, వెంకటరమణ నాయుడు, హెచ్ఎంలు సురేంద్ర, రెడ్డి బాబురెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్లు రాజేంద్ర, కృష్ణయ్య పాల్గొన్నారు.

# 28వ తేదీన వాహనాల వేలం పాట

పీలేరు, డిసెంబరు 26 ప్రభాతవార్తః

పీలేరు ఎస్ఈబీ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలకు 28వ తేదీన వేలం వేయనున్నట్లు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, తెలిపారు. ఆసక్తి గలవారు వివరాలకు పీలేరు ఎస్ఈబీ స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

# రాష్ట్రస్థాయి యోగ లీగ్ పోటీలకు శ్రీభువన విద్యార్థులు

పీలేరు, డిసెంబరు 26 ప్రభాతవార్తః

స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో డిసెంబరు 27వ తేదీ తిరుపతి శ్రీనివాస సో ్పర్ట్సు కాంప్లెక్సు నందు రాష్ట్రస్థాయి యోగా లీగ్ పోటీలు జరగనున్నాయి. 8-12, 12-14 మద్య వయస్సు కలిగిన జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి యోగా లీగ్ పోటీలలో పాల్గొంటారు. అన్నమయ్య జిల్లా నుంచి 16 మంది రాష్ట్రస్థాయి యోగా లీగ్ పోటీలకు ఎంపిక కాగా అందులో పీలేరు పట్టణంలోని శ్రీభువన విద్యాలయం నుంచే 9 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం విశేషం, ఈ సందర్భంగా భువన పాఠ శాల వ్యవస్థాపకులు ఉమా రమాదేవి మాట్లాడుతూ తమ పాఠశాలలో విలువలతో కూడిన విద్యతో పాటు యోగ, ధ్యానం, కరాటే సాంస్కతిక కార్యక్రమాలలో కూడా ప్రత్యేక శిక్షణ ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. షీ దివ్య యోగ విద్యాలయ అధ్యక్షురాలు మరియు అన్నమయ్య జిల్లా శాప్ యోగ కోచ్ డాక్టర్ పీవీయస్ లక్ష్మీసుధాకర్ తమ పిల్లలకు యోగా ధ్యానంలో శిక్షణ ఇచ్చినందువల్ల తమ పాఠశాల నుంచి జిల్లాలోనే అత్యధికంగా 9 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా లీగ్ పోటీలకు ఎంపికె కావడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అందుకు తమ విద్యార్థులకు తగిన శిక్షణ ఇచ్చిన డాక్టర్ పీవీఎస్ లక్ష్మీ సుధాకర్కు కతజ్ఞతలు తెలిపారు.

# స్పందనకు గైర్హాజరైన అధికారులపై ఫిర్యాదు

ఓబులవారిపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన ఓబులవారిపల్లెలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన, కలెక్టర్ వీసీ కార్యక్రమాలకు శాఖాపరమైన అధికారులు గైర్హాజరు కావడం పట్ల వారి వివరాలపై అధికారు లకు ఫిర్యాదు చేస్తున్నట్లు తహసీల్దార్ పీర్మున్నీ అన్నారు. సోమవారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి, వీసీ కార్యక్రమాలకు శాఖాపరమైన మండల స్థాయి అధికారులు కొద్ది రోజుల నుంచి గైర్హాజరవు తున్నారని వారిపై పైఅధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కలెక్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలకు అధికారులు హాజరై శాఖాపరమైన సమస్యలపై వచ్చే వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించాల్సిన అధికారులు సమావేశాలకు దుమ్మా కొట్టడం సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుందని ఆమె సూచించారు. ఎంత వరకు రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరిస్తున్నామే తప్ప మిగతా శాఖాపరమైన సమస్యలు పెండింగ్లో ఉన్నాయన్నారు. కార్యక్రమానికి ఎండీవో కార్యాలయం అధికారులు హాజరవుతున్నారే తప్ప మరే ఇతర శాఖల అధికారులు హాజరుకావడం లేదని ఈ విషయాన్ని హాజరుకాని అధికారుల వివరాలు సేకరించి కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కృష్ణమూర్తి, గ్రామ సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు, ఆర్ఐలు, వీర్వోలు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వానికి స్పందన : ఎమ్మెల్యే

పెద్దతిప్ప సముద్రం డిసెంబర్ 26, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని పెద్ద రెడ్డి ద్వారకనాథ్ రెడ్డి తెలిపారు. తం బళ్లపల్లి నియోజకవర్గంలోని మండల కేంద్రమైన పిటిఎంలో సోమవారం ఎమ్మెల్యే తో పాటు స్థానిక ఎంపీపీ జి మహమ్మద్. జడ్పిటిసి ఉంగరాల శివన్న. కార్యకర్తలు. అధికారులు కలిసి పిటిఎం పట్టణంలోని పలు వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారు లతో ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మొహమ్మద్. జెడ్పిటిసి ఉంగరాల శివన్న. ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. ఏవో ప్రేమలత. ఇంచార్జ్ తహసిల్దార్ విద్యాసాగర్. హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు. ఎంఈఓ నారాయణ. సర్పంచులు సుబ్బిరెడ్డి. అనసూయ మంజునాథ రెడ్డి. రహమతుల్లా. భాస్కర్ నాయుడు. జక్కల రామానుజులు. శ్రీదేవి రామ కృష్ణ.లోకేష్ రెడ్డి. కో ఆప్షన్ ఖాదర్ వలీ. ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి. మాజీ సర్పంచ్ మల్లెల వెంకట. వైస్ ఎంపీపీ శోభా శంకర్. ములకలచెరువు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని సురేంద్ర. సింగల్ విండో సుబ్రహ్మణ్యం. సుబ్బురాం. ఎంపిటీసీలు కార్యం చంద్ర. సయ్యద్ బాషా కేశవ ఉత్తన్న. జిల్లా వ్యవసాయ సలహా సభ్యులు రవికుమార్. సింగల్ విండో డైరెక్టర్ సభ్యులు జయచంద్రారెడ్డి. వాటర్ షెడ్ చైర్మన్లు రఘునాథరెడ్డి. శ్రీనివాసులు. వైసీపీ నాయకులు సాదిక్ భాషా వెంకట్ రెడ్డి. కుంచె శ్రీనివాసులు. సద్దాం. పట్టా రాఘవ, ప్రభుత్వ అధికారులు. సచివాలయాల సిబ్బంది. వైసిపి కార్యకర్తలు. ప్రజలు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన్ రంగా వర్ధంతి

బద్వేలు, డిసెంబరు 26 ప్రభాతవార్త :



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిటి పెన్నిధి స్వర్గీయ వంగవీటి మోహన రంగా 34వ వర్ధంతి బద్వేలు పట్టణంలోని బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు (డివి), ప్రధాన కార్యదర్శి కొర్రపాటి సురేంద్ర, ఉపాధ్యక్షులు కొంకుల వెంకట రమణ మాట్లాడుతూ పేద కుటుంబాలలో ఆశాజ్యోతిగా నిలిచిన వంగవీటి రంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. కులాలకు అతీతంగా పేదల కోసం పోరాడుతూ సమస్యల పట్ల స్పందిం చడమేగాక వెను వెంటనే పరిష్కారానికి అధికారుల వద్ద తన పంథాను చూపించి సమస్యలు పరిష్కరించే వారన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు సురేష్, ఎల్ఐసి సుబ్బారావు, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, శ్రీని వాసులు, బాసికం శ్రీనివాసులు, సుమంత్, శ్రీను, హరి పాల్గొన్నారు.

# ఎస్బివిఆర్ కళాశాలలో క్రీడా పోటీలు

బద్వేలు, డిసెంబరు 26 ప్రభాతవార్త :



మ్యాక్స్ స్పీడ్ ఐఐటి నీట్ ఫౌండేషన్, ఫాతిమా పాఠశాల ఆధ్వర్యంలో మాస్ట్రో-2022 గాను ఎస్బివిఆర్ కళాశాల ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈవో అశోక్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థు లు ఇంటి దగ్గర ఎక్కువగా మొబైల్కే పరిమితమయ్యారని, ఈ క్రీడా పోటీలు నిర్వహించడం వలన వారిలో మానసిక ఒత్తిడి తగ్గించినట్లవుతుందని అన్నారు. శారీరక దృఢత్వాన్ని పెంపొందించే విధంగా ఈ క్రీడా పోటీలు ఒక టీంలా కలిసి ఆడేలా నిర్వహిస్తున్నామన్నారు. ఎస్బివిఆర్ కళాశాల డీన్ రామలక్ష్మిరెడ్డి, ప్రిన్సిపాల్ వెంకట సుబ్బారెడ్డి పాల్గొని విద్యార్థులలో క్రీడల పట్ల ఉత్సాహాన్ని పెంచారు. అన్ని అటల పోటీలకు సంబంధించి విజేతలను ప్రకటిం చారు. క్రిడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదలకు అండ ఎర్రజెండా : సీపీఐ

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బస్టాండు మూడు రోడ్ల కూడలిలో సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ కార్మికుల కర్షకుల ప్రయోజనాల కోసం సోషలిస్టు లక్ష్య సాధన కోసం భారతదేశంలో ఏర్పాటు చేసుకున్న పార్టీ సీపీఐ అన్నారు. నేటి తరం నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఆదర్శమైన కమ్యూనిస్టు నాయకులు ప్రజా ఉద్యమా లను సమీకరిస్తే తప్ప ఈ దేశంలో మతోన్మాధ బీజేపీని ఓడించలేమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎన్.రమేష్, మండల నాయకులు చాంద్ బాషా, వెంకటరమణ, సయ్యద్ బాషా, రెడ్డయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

వేంపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త



వేంపల్లెలోని శ్రీరామ్‌నగర్‌లో సోమవారం నందిని, జ్ఞానేష్ అనే ఇరువురిని బస్సు ఢీకొట్టడంతో గాయపడ్డారు. చికిత్స అనంతరం వేంపల్లెకు చేరుకున్నారు. వీరిని మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతినిధులు పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని హామీఇచ్చారు. ఎలాంటి సహాయానికైనా సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరు మెరుగైన చికిత్స కోసం తిరుపతి వెళ్లాల్సి ఉండగా, అందుకు అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని బాధిత కుటుంబీకులు విన్నవించారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా ఆసుపత్రిలోని అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందుకు డాక్టర్ ఎస్ఎఫ్ బాషాను మానవత ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ, ఉపాధ్యక్షుడు ఓబుళరెడ్డి, ప్రతినిధులు డాక్టర్ రంగయ్య, శ్రీకళ, బాలాజి, మస్తాన్‌రెడ్డి, అనీల్‌కుమార్‌రెడ్డి, శ్రావణ్, సమీర్, రహీం, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల మంజూరుపై అపోహాలు వద్దు

### మున్సిపల్ కమీషనర్ ప్రమీల

మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



ప్రభుత్వ పెన్షన్ల మంజూరుపై లబ్దిదారులు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దంటూ మున్సిపల్ కమీషనర్ ప్రమీళ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన స్పందనాలో పలువురు పెన్షన్‌దారులు పెన్షన్ రద్దు అయినట్లు కమీషనర్‌కు విన్నవించడం జరిగింది. ఈసందర్భంగా కమీషనర్ విలేకర్లతో మాట్లాడుతూ అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. సర్వే ఆధారంగా అనర్హులుగా ఉన్న వారిని మాత్రమే గుర్తించి పెన్షన్‌లను తొలగించడం జరుగుతుందన్నారు. అర్హులుగా ఉండి పెన్షన్ రాని వారికి మళ్ళీ యదావిధిగా పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకొంటామన్నారు. వృద్ధు లు, వితంతువులు పెన్షన్‌పై ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. స్పందన లో వచ్చిన ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగు తుంద న్నారు. ముఖ్యంగా వీధిదీపాలు, రోడ్లు, మురుగు నీటి కాలువలు, పారి శుద్ధ్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఈ శిరీష, ఏఈ స్నేహప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసి అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీఠ

మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



ఆర్టీసి సంస్త అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆర్టీసి బోర్డు డైరెక్టర్ రాజారెడ్డి తెలిపారు. సోమవారం ఆర్టీసి డిపో ప్రాంగణంలో ఉద్యోగులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దివంగత నేత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆర్టీసి అభివృద్ధికి చేయూత ఇవ్వగా అప్పట్లో సంస్థ ఆర్థికంగా నిలదొక్కుకొందన్నారు. వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగిందన్నారు. సాహోపేత నిర్ణయంతో కరోనా కష్టకాలంలో కూడా ఆర్టీసి ఉద్యోగులను పూర్తిగా ఆదుకొన్నారన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ప్రజా రవాణా విభాగంకు రూ.8,616కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. సంస్థ మరింత అభివృద్ధి చెందేందుకు ఆర్టీసి బోర్డు సమావేశంలో చర్చిస్తానన్నారు. సమావేశంలో డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చలో కురబలకోటను జయప్రదం చేయండి

### కురబసంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు

మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



కురబల ఆరాధ్యదైవమైన శ్రీభక్త కనక దాస్ 535వ జయంతి ముగింపు ఉత్సవాలు సందర్భంగా ఛలో కురబల కోట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కురబసంఘం అధ్యక్షులు, షెపర్డ్స్ ఇండియా ఇంటర్‌నేషనల్ నాయకులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. కనకదాస్ ముగింపు ఉత్సవాలకు రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కెవి.ఉషశ్రీ చరణ్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతా రన్నారు. దీంతోపాటు రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య, తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిలు హాజరవుతారన్నారు. వీరితో పాటు దేశ, రాష్ట్ర నలు మూలల నుంచి కురబ సంఘం నాయకులు విచ్చేస్తారన్నారు. కార్యక్రమానికి కురబ సంఘం నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో షెఫర్డ్ ఇండియా ఇంటంనేషనల్ నేషనల్ కోఆర్డినేటర్ హరీష్ పూజారప్ప, మంజునాథ్, మోక్షిత్ పాల్గొన్నారు.

## మల్లయ్యకొండలో అభివృద్ధిపై ఆర్డీవో ప్రశంస

తంబళ్లపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త:



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్ల య్య కొండ అనతికాలంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సహకారం మరువలేనిదని మదనపల్లె ఆర్డీవో మురళీ ప్రశంసలతో ముంచెత్తారు. సోమవారం ఆయన మల్లయ్య కొండకు కుటుంబ సమేతంగా హాజరై మహాశివుని సందర్శించి పావనమయ్యారు. వారికి మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, దేవాదాయశాఖాధికారి కొండకిట్ట వారికి సాదరంగా ఆహ్వానం పలికి స్వామి దర్శనం చేయించారు. ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు స్వామికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు నిర్వహించి ఆర్డీవోతో పాటు అందరికీ ప్రసాదాలు పంచి పెట్టారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘర్షణ కేసులో నలుగురికి జైలు శిక్ష, జరిమానా

కమలాపురం, డిసెంబరు 26, ప్రభాతవార్త:

కమలాపురం మండలం బయనపల్లెకు చెందిన నలుగురికి కమలాపురం జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ హరిబాబు ఆరు నెలలు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2018లో భూమి తగాదా విషయంలో మండలంలోని బయనపల్లెకు చెందిన సిరిగిరెడ్డి చిన్న రామిరెడ్డి, తులసీశ్వర్‌రెడ్డిలపై అదే గ్రామానికి చెందిన శిరిగిరెడ్డి శివశంకర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న, సుశీలమ్మలు ఘర్షణపడి దాడి చేసిన ఘటనలో అప్పట్లో బాధితుల ఫిర్యాదు మేరకు కమలాపురం పోలీసు కేసు నమోదు మేరకు కమలాపురం పోలీసులు కేసు నమోదు చేవారు. మెజిస్ట్రేట్ విచారణలో దాడి చేసిన విషయం రుజువు కావడంతో పలు సెక్షన్ల ప్రకారం నిందితులకు ఆరు నెలఉల జైలు శిక్షతో పాటు వెయ్యి జరిమానా విధించాని ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు.

## పెన్నానదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

కమలాపురం, డిసెంబరు 26, ప్రభాతవార్త:

కమలాపురం మండలం కంచన్నగారిపల్లె వద్ద పెన్నానదిలో ఒడ్డుకు కొట్టుకు వచ్చిన ఒక గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కోగటం వీఆర్‌ఓ కమలాపురం ఎస్సై చిన్న పెద్దయ్య తన సిబ్బందితో కలిసి వెళ్లి పరిశీలించి గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేశామన్నారు. కమలాపురంలో తప్పిపోయిన వారు ఉంటే సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

## కొత్త సంవత్సరం పింఛనుదారుల గుండెల్లో గుభేలు

### – డీసీసీ మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్

కడప ఏడురోడ్లు, డిసెంబరు 26, ప్రభాతవార్త:



కొత్త సంవత్సరం ప్రభుత్వం పెన్షన్‌దారుల గుండె గుబేల్ అనిపించేలా పెన్షన్లను సాకులతో రద్దు చేయడం మంచి సంస్కృతి కాదని డీసీసీ మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్ అన్నారు. ఇంటికి మూడు మీటర్లు ఉన్నాయని, కారు ఉందని, కొకుకు ఇన్‌కంట్యాక్స్ కదుతున్నాడనే సాకుతో కొన్ని లక్షల మంది లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చి పెన్షన్ లేకుండా చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. కొడుకులు తమ తల్లిదండ్రులను వదిలేసి వెళ్లిపోయి సంవత్సరాలు అయిపోయాయని, రేషన్‌కార్డులో పేరు ఉన్నందున అతను ఇన్‌కం ట్యాక్స్ కడుతున్నాడని నెపంతో పెన్షన్ తొలగించాలని చూడడం ఎంత వరకు సమంజసమన్నారు. తొలగించిన పెన్షన్లను కొనసాగించాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుందన్నారు.

## పెన్షన్ రద్దు నోటీసులను ఉప సంహరించుకోవాలి

### – తెదేపా సీనియర్ నేత లక్ష్మిరెడ్డి, కార్పొరేటర్ ఉమాదేవి

కడప కార్పొరేషన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:



అర్హులైన పేదల పెన్షన్‌లను ప్రభుత్వం తొలగింపునకు పూనుకోవడం అన్యాయమని జడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్, టీడీపీ సినయర్ నేత ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ జి.ఉమాదేవిలు అన్నారు. పింఛన్లు మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న వితంతువు, ఒంటరి మహిళ, వికలాంగుల, వయోవృద్ధులకు జగన్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.ఎస్.ప్రవీణ్‌చంద్‌కు వినతి పత్రాన్ని అందించారు. సుమారు 4వేల మందికి పింఛన్లు తొలగిస్తామని ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని పింఛన్లను యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కరెంటు బిల్లు 300 యూనిట్లు మించకూడదని గతంలో లేని ఆంక్షలు విధించి పింఛన్ల తొలగింపునకు నోటీసులు ఇవ్వడం భావ్యం కాదన్నారు. జిల్లాలో 10వేల మందికి రాష్ట్రంలో సుమారు 5లక్షల మందికి పింఛన్లు రద్దు చేసే ఆలోచన మానుకోవాలన్నారు. లేనియెడల నిరసన పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పాల కొండ్రాయ దేవస్థాన మాజీ ఛైర్మన్ ఓబుల్‌రెడ్డి, 42వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వన్‌స్టాఫ్ సెంటర్ శిశు గృహంలో విజ్ఞాన సదస్సులు

కడప లీగల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి ఎస్.కవిత కడప పట్టణం రిమ్స్ ఆవరణలో ఉన్న వన్‌స్టాఫ్ సెంటర్‌ను కొండయ్య పాలెంలో ఉన్న శిశు గృహం, చిన్నచౌకులో ఉన్న చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హోంలను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం వన్ స్టాఫ్ సెంటర్, ఒకేచోట అనేక సేవలు, రిజిష్టర్స్‌ను పరిశీలిందం జరిగింది. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. సీనియర్ సిటిజన్ చట్టం టోల్ ఫ్రీ నెంబర్ 14567 పట్ల అవగాహన కల్పించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారిని సంప్రదించవచ్చున్నారు.

## స్పందన ఫిర్యాదులపై స్పందించండి : ఎస్పి

కడప క్రైం, డిసెంబరు 26, ప్రభాతవార్త:



జిల్లాలో బాధితులు పోలీసుశాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ స్పందన కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్సు ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

చాపాడు డిసెంబర్ 26, ప్రభాతవార్త



స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం బద్రిపల్లె గ్రామానికి చెందిన. దళిత రైతు.డేగల జయమ్మ కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బద్రి పల్లె గ్రామ రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 148- బి4 నందు తమ హక్కు అనుభవంలో ఉన్న ఎకరా 40 సెంట్లు భూమి ముటేషన్. పట్టాదార్ పాసు పుస్తకముల కొరకు గ్రామ రెవెన్యూ అధికారి లంచం లేనిదే పనిచేయడం లేదని తమకు న్యాయం చేయాలని ధర్నా అనంతరం తహసిల్దారు జె ఎస్ సుభానికి వినతి పత్రం సమర్పించారు. ఈ విషయమై తహసిల్దారును వివరణ కోరగా పైన పేర్కొన్న సర్వే నెంబరుకు సంబంధించి న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్తామని వివరించారు.

## నాల్గవ వారం కొనసాగిన జిల్లా గ్రీవెన్‌సెల్

రాయచోటి రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:



ప్రతి సోమవారం జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు వచ్చే గ్రీవెన్స్ సెల్ అర్జీదారులు, ప్రజలకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం నేటితో 4వ సోమవారానికి చేరుకొంది. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు బేపారి మహ్మద్‌ఖాన్ సౌజన్యంతో సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు గ్రీవెన్ సెల్ నిమిత్తం వచ్చిన అర్జీదారులు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారం వారం ఎమ్మెల్యే ఆధ్వ ర్యంలో దాతల సౌజన్యంతో గ్రీవెన్ సెల్ రోజున జిల్లా వ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడం హర్షణీయం. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, కౌన్సిలర్లు, నాయ కులు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యాం, పల్లపు రమేష్ కసిరెడ్డి, వెంకట నరసింహారెడ్డి, అన్నా సలీం, అజ్మతుల్లాఖాన్, బేపారి జబీవుల్లా, బేపారి అసద్ ఖాన్, కొత్తపల్లె ఇంతియాజ్, జావీద్, అమీర్, నాగేంద్ర పాల్గొన్నారు.

## కమలాపురంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి

కమలాపురం, డిసెంబరు 26, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణంలో సోమవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలా పురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కమలాపురం మున్సిపాలిటీ పరిధిలో 20వ వార్డు 2వ వార్డులో మండల కన్వీ నర్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి జగన మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కమలాపురం ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసు కున్నారు. కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లా రెడ్డి, వాసుదేవరెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎర్రబల్లి చిన్న సుబ్బారెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రభా కర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లేష్, టీడీపీ నియోజకవర్గ కాపునాయకుడు దాది రామయ్య, విభరాపురం రాఘవరెడ్డి, నాగేంద్ర, పల్లె రామసుబ్బారెడ్డి, రెడ్డయ్య, పఉత్తా శ్రీని వాసులురెడ్డి, అన్వర్ బాషా, ఐటీడీపీ నరసింహ, అబ్దుల్ నబీ, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్లు రద్దు చేస్తే ఊరుకోం : నీలి శ్రీనివాసరావు

కడప వైద్య విభాగం, డిసెంబరు 26, ప్రభాతవార్త:



కమలాపురం నియోజక వర్గం సి.కె. దిన్నె మండలంలోని 16వ వార్డులో సోమవవారం కాంగ్రెస్ శ్రేణులు జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాన్ని సోమవారం సందర్శించారు. ఆ గ్రామ సచివాలయానికి సంబంధించి 16/2లో 487 సామాజిక పెన్షన్లు ఇస్తున్నామని, అందులో ఇప్పుడు 99 మంది లబ్ధిదారులు వివిధ కారణాలతో నోటీసులు ఇవ్వడం జరిగిందని అధికారి మైఖేల్ కాంగ్రెస్ నేతలకు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నేతలతో తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇల్లు పెద్దగా ఉందని, కొంత మందికి కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని కొంత మందికి నోటీసులు ఇచ్చారన్నారు. 15 రోజుల లోపు నిరూపించుకోకుంటే పెన్షన్లు రద్దు చేస్తామని చెప్పారన్నారు. మాకేమైనా పొలాలు ఉన్నాయా? ఇల్లు ఉంటే పెన్షన్ ఇవ్వడానికి ఇబ్బంది ఏంటని వారు ప్రశ్నించారు. అనంతరం నీలి శ్రీనివాసరావు సచివాలయ అధికారులతో ప్రజలతో మాట్లాడుతూ ఇల్లు కొలతలు వేసేటప్పుడు ప్రజల పక్షాన ఆలోచిం చాల న్నారు. తప్పకుండా ఈ సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, పెన్షన్లు అందుకుంటున్న ఏ ఒక్కరికి పెన్షన్ పోకుండా ఉండేలా పోరాటం చేస్తా మన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుతో పాటు నియో జకవర్గ నేత తిరుమలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, సుబ్బరాయుడు, సూర్యుడు, సత్య పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో నిత్యం మోసాలే

కడప వైద్య విభాగం, డిసెంబరు 26, ప్రభాతవార్త:



జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిత్యం మోసపూరిత ప్రకటనలు హామీలతో ప్రజలను మోసం చేస్తూ ఉందని తన పాద యాత్రలో అవ్వ తాతలకు ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చాక అవ్వ, తాతల పెన్షన్లు తొలగిస్తూ వారిని మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని కడప జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ విమర్శించారు. తెదేపా ప్రభుత్వంలో పెన్షన్ ఒక్క సారిగా రూ.200 నుంచి రూ.2వేలు వరకు పెంచి మూడు నెలలకు ఒక సారి కొత్త పెన్షన్లను మంజూరు చేస్తూ వంద శాతం పెన్షన్లు అందించిన ఘనత తెదేపాకే దక్కిందని పెన్సన్ ఇచ్చే దానికి పాత పెన్షన్లను ఏడాది తొలగించలేదని అది తెదేపా ప్రభుత్వం గొప్పదన మన్నారు. పెన్షన్ రూ.3వేలకు వరకు పెంచుకుంటూ పోతామని ఇప్పుడు ఉన్న పెన్షన్లు తొలగించడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 16వేల పెన్షన్లు తొలగించడానికి నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తొలగింపు చర్యను ఆపి జనవరి నుంచి అందరికీ పెంచిన పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ, రెడ్డయ్య యాదవ్, అనిల్ పాల్గొన్నారు.

## ఏఐటియూసీ ఆవిర్భావ దినోత్సవం

ప్రొద్దుటూరు డిసెంబర్ 26, ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ (ఏఐటియుసి) 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ సభ్యులు తమ ఇంటి వద్ద ఆవిష్కరణలు గావించి అనంతరం పెన్నా నగర్ లోని సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య పతాకా విష్కరణ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది పార్టీ కార్యకర్తలను బన్నిధానం చేసి పది లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేసిన చరిత్ర సిపిఐది అన్నారు దేశంలో మోడీ మతతత్వ విధానాలను తిప్పికొట్టి మతసామరస్యానికి కృషి చేయాలన్నారు ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడుకోవడం ద్వారా దేశాన్ని కాపాడిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు సిపిఐ నాయ కులు శివారెడ్డి నరసింహ శ్రీను నాయబ్ రసూల్ మద్దిలేటి ప్రతాప్ ప్రమీల రామ లత సుజాత భాష ఇన్సాఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఏఐటీయూసి ఏసోబు ఏఐవైఎఫ్ కొసెట్టి సురేష్ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో నూతన వస్త్రాలు, అన్నప్రసాద వితరణ

కడప వైద్య విభాగం, డిసెంబరు 26, ప్రభాతవార్త:



కడప నగరం ఆజాద్‌నగర్‌లో ఉన్న బృంద వృద్ధాశ్రమంలో సోమవారం అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఖాజీపేట మండలం బక్కాయపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు పత్తి బయపురెడ్డి (రిటైర్డ్ ప్రిన్సిపల్) మొదటి వర్ధంతి పుర స్కరించుకొని ధర్మపత్ని విజయలక్ష్మి కుటుంబ సభ్యులు ఆర్థిక సమాయంతో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నూతన వస్త్రాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాగ్దాడం శివ శంకర్, మీకోసం సేవా సంస్థ పుల్లగూర విష్ణువర్ధన్, తంబిశెట్టి వేణుగోపాల్, ఆశ్రమ నిర్వాహకులు అట్లూరు బాల సుబ్బయ్యలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు కడప క్రీడాకారులు

కడప ఏడురోడ్లు, డిసెంబరు 26, ప్రభాతవార్త:



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28, 29, 30న జరిగే రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు నలుగురు కడప క్రీడాకారులు ఎంపికయ్యారని మాస్టర్ జంషీర్ తెలియజేశారు. అండర్-14 బాలికల విభాగంలో హలిమా సాదియా జెస్సీకా షారూన్, అండర్-17 బాలికల బాలుర విభాగంలో గంగామయి, అప్సర్ బాషాలు ఎంపికయ్యారని తెలిపారు. తమ వద్ద శిక్షణ పొందుతున్న వారు ఎంపిక కావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని కోచ్ నరసింహా అన్నారు.

## ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు

కడప ఏడురోడ్లు, డిసెంబరు 26, ప్రభాతవార్త:



ఎర్ర జెండాకు ఘనమైన చరిత్ర ఉందని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బసిరున్నీషా అన్నా రు. అనేక ఉద్యమాల సమస్యల నుద్దే శించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసిందని ఏపీ 98వ వార్షికోత్సవం సందర్భంగా కడప పట్ట ణంలోని కళాక్షేత్రం నుంచి ర్యాలీకి మహిళా సమాఖ్య నాయకురాళ్లు సమయా త్తమై జియోన్ కాలేజీలోని బహిరంగ సభకు హాజరయ్యారు.

## మనస్థాపంతో ట్రాన్స్‌కో ఉద్యోగి ఆత్మహత్య

మదనపల్లెక్రైం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



భార్య కాపురానికి రాలేదన్న మన స్థాపంతో ట్రాన్స్‌కో ఉద్యోగి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ సంఘటన కురబలకోట మండలంలో సోమవారం జరిగింది. పోలీసులు కథనం మేరకు మండలంలోని జంగావారిపల్లెకు చెందిన సిద్దప్ప కుమారుడు మస్తాన్ రాజు(30) పుంగనూరు మండలం కేసిపల్లె సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌కో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి మదన పల్లెకు చెందిన మంజులతో నాలుగు సంవత్స రాల క్రితం వివాహమైంది. కుటుంబ విషయమై భార్య కొన్ని రోజుల క్రితం భర్త ను వదిలేసి పుట్టింటికి వెళ్ళింది. ఎన్నిసార్లు పిలిచినా రాకపోవడంతో మనస్థాపానికి గురైన మస్తాన్‌రాజు ఇంటిలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు గుర్తించి మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శవ పరీక్షలు నిమిత్తం ఆసు పత్రిలోని మార్చురికి తరలించారు. మృతుడు కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ముదివేడు పోలీసులు తెలిపారు.

## నిబంధనల మేరకే పింఛన్‌దారులకు నోటీసులు : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేదరికమే అర్హతగా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు పింఛన్ అందిస్తున్నారని ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రతి పింఛన్‌దారుని అర్హతపై విచారణ జరిపేందుకు నోటీసులు జారీ చేస్తారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైసిపి నాయకులు పట్టణం, గ్రామాలలో పింఛన్లు తొలగించారని ఎమ్మెల్యే రాచమల్లు దృష్టికి తెచ్చారు అందుకు స్పందించిన ఆయన పింఛన్లు తొలగించ లేదని వారి అర్హతపై అధికారులు విచారణ చేసి నివేదికలు అందజేయాలని పింఛన్దారులకు నోటీసులు జారీ చేశారన్నారు విద్యుత్ చార్జీలు 300 యూనిట్లు పైన రావడం 10 ఎకరాల భూమి కలిగి ఉండడం వేయి చదరపు అడుగుల ఇల్లు పట్టణంలో ఉండటం జీఎస్టీని చెల్లించడం ఇన్కమ్ టాక్స్ చెల్లించడం లాంటిది ఉంటే పింఛన్కు అర్హత లేదన్నారు. పై వాటన్నిటిపై వాస్తవాలను లిఖితపూర్వకంగా సచివాలయంలో అందజేయాలన్నారు. నియోజకవర్గంలో మొత్తం 2003 పింఛన్ దారులకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది అన్నారు. గతంలో 2 లక్షల 62 వేల పింఛన్దారులకు నోటీసులు ఇచ్చినా తొలగించిన పింఛన్లు 62వేలు మాత్రమే అని తెలిపారు ఇప్పుడు కూడా నియోజకవర్గంలో 2300 ఇంచన్దారులకు నోటీసులు ఇచ్చారన్నారు విచారణ నిమిత్తం పింఛన్లు కొనసాగుతాయని విజ్ఞప్తి చేశారు దీనివల్ల ఎవరు భయపడాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు.

## 2024లో వైకాపా జెండా ఎగురవేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్రంలోనూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని 2024 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే మన లక్ష్యంగా ప్రతి సచివాలయానికి విశ్వాసం సామర్థ్యం పార్టీ పట్ల ప్రేమ ఉన్నవారికి ప్రాధాన్యత నిస్తూ పార్టీ కన్వీనర్‌లను నియమించుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వైసీపీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు సోమవారం స్థానిక ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలలో వైసిపి గ్రామ మండల నాయకులు, వార్డు కౌన్సిలర్లు , పట్టణ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గంలో ప్రతి సచివాలయానికి ఒక మహిళ, ఇద్దరు పురుషులు తో కలిపి ముగ్గురు కన్వీనర్లను నియమించుకోవాలని సూచించారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని 175 నియోజక వర్గాలకు 175 గెలి పించాలన్న ఆలోచనకు మన వంతు కృషి చేయాలన్నారు ఇప్పటినుండి ఎన్నికల వరకు పార్టీ గెలుపు కోసం శ్రమించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి రాజుపాలెం మండలం ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి వైసిపి నాయకులు బోరెడ్డి ప్రొద్దుటూరు మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి పట్టణ వైసిపి నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి నుండి గ్రామాలవారీగా రచ్చబండ : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు డిసెంబర్ 26, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన అనంతరం ఫిబ్రవరి 2023 నుండి రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రొద్దుటూరు రాజుపాలెం మండలం వైసిపి నాయకులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యలు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో తెలుసుకుని మిగిలిన అభివృద్ధి పనులు 2023 డిసెంబర్ చివరి కల్లా పూర్తి చేస్తానన్నారు ఈ రచ్చబండ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలంతా ఒకే చోట కు వచ్చేలా దండోరా వేయించి వారి సమస్యలు తన దృష్టికి తెచ్చేలా కృషి చేయాలని గ్రామ వైసిపి నాయకులకు సూచించారు గ్రామంలోని ప్రజలకు అవ సరమైన మౌలిక వసతులు ఏర్పాటు రోడ్లు కాలువలు మంచినీటి సౌకర్యం విద్యుత్తు పనులు పూర్తిచేసిన తర్వాతే ఓటు అడుగుతానని నాయకులకు తేల్చి చెప్పారు. ఎమ్మెల్యే రాచమల్లు గ్రామాల అభివృద్ధిపై తేల్చి చెప్పడాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి గ్రామ సర్పంచులు ఎంపిటీసీలు గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు మండల వైసిపి కన్వీనర్‌గా మార్తల ఓబులరెడ్డి

ప్రొద్దుటూరు డిసెంబర్ 26, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా చౌటపల్లెకు చెందిన మార్తల ఓబులరెడ్డి నియమించారు సోమవారం స్థానిక మండల కార్యాలయంలో మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీకి సంబంధించిన కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ గా నియమించబడిన మార్తల ఓబుల రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వైసిపి మండల కన్వీనర్‌గా నియమించిన ఎమ్మెల్యే రాచ మల్లు శివ ప్రసాద్ రెడ్డికి జిల్లా నాయకులకు మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్ట పరిచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సీపీఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం

కమలాపురం, డిసెంబరు 26, ప్రభాతవార్త:



సీపీఐ 98వ వార్షికోత్సవం కమలాపురంలోని అడ్డ రోడ్డులో ఏపీ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంవీ సుబారెడ్డి సీపీఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సీపీఐ 1925లో కాన్పూర్‌లో ఆవవిర్భవించిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం ఎన్నో సుధీర్ఘమైన పోరాటాలు చేసిన పార్టీ సీపీఐ తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపిన చరిత్ర సీపీఐకి దక్కుతుందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్ధాఆలు విద్య, వైద్యం, మౌలిక సదు పాయాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యాలు చెందా యన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జి.నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు అమ్ములు, మరియమ్మ, డీకేఎస్ నాయకులు గంగయ్య, రాయప్ప, గంగిశెట్టి, భద్రుడు పాల్గొన్నారు.

## మోదీ, జగన్‌లను గద్దె దించడమే లక్ష్యం : సిపిఐ

కడప ఏడురోడ్లు, డిసెంబరు 26, ప్రభాతవార్త:



దేశంలో రాష్ట్రంలో కార్పొరేట్ రంగాల వారికి గుమాస్తాలుగా తయారైన దేశ ప్రధాని మోదీ, రాష్ట్ర సీఎం జగన్‌ల ప్రభుత్వాలు గద్దె దిగితేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని సోమవారం రైల్వేకోడూరులో సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వంద మీటర్ల అరుణపతాకంతో ర్యాలీ జరిగింది. అనంతరం రైల్వే కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి, చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య దేశంలో మోదీ పరిపాలన దేశ ఆర్థిక వ్యస్థను దేశ ప్రజలు అభివృద్ధి తిరోగమన స్థితిలో ఉందన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో సీఎం జగన్‌ను గద్దె దింపే వరకు ఇలాంటి పరిస్థితి తప్పవన్నారు. కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు శివరామకృష్ణ దేవరా, నియోజకవర్గ సహాయ కార్యదర్శులు మండల కార్య దర్శులు, మండల సహాయ కార్యదర్శులు, జిల్లా సహాయ కార్యదర్శి ఉపాధ్య క్షులు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ మండల నాయకులు, ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైకిల్ యాత్రలో వరల్డ్ రికార్డ్ సాధిస్తా

### సైకిల్ యాత్రలో చైతన్యకు స్వాగతం పలికిన ఆర్యవైశ్యులు





**బద్వేలు అర్బన్, డిసెంబరు 26 ప్రభాతవార్త :**

నెల్లూరు జిల్లా బుచ్చికి చెందిన గుర్రం చైతన్య అనే ఆర్యవైశ్య యువకుడు అన్ని రాష్ట్రాలలో సైకిల్ యాత్ర చేపట్టి వరల్డ్ రికార్డ్ సాధిస్తానని ఆదివారం నెల్లూరులో మొదలుపెట్టిన సైకిల్ యాత్ర సోమవారం సాయంత్రం బద్వేలుకు చేరుకున్నారు. సైకిల్ యాత్రలో బద్వేలుకు చేరుకున్న గుర్రం చైతన్యకు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, ఆవోపా కమిటీ అధ్యక్షులు నూకల రెడ్డెయ్య, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సీనియర్ జర్నలిస్ట్ యాదాళ్ళ తిమ్మరాజు, ఆవోపా స్టేట్ మెంబర్ చప్పరపు సుబ్బారావు, ఆర్యవైశ్య ప్రముఖులు రాచపూడి వెంకటరత్నం, శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్టనర్స్ పత్తిరాజా గారి కృష్ణమూర్తి, చిందుకూరి సుధాకర్, మెంటా ప్రసాద్, ఆవోపా మెంబర్స్ యల్లనూరు వెంకట రమణ, చీదెళ్ళ వెంకట సుబ్బయ్య, పబ్బతి చక్రపాణితో పాటు జొన్నలగడ్డ సుధాకర్, కొండపల్లి సుభాష్, నాగ మహేష్, మెంటా నాగేశ్వరరావు, అనుమలశెట్టి సిద్దయ్య, దర్శి చిన్న వెంకట సుబ్బయ్యతో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు సాదరంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించి, వాసవీ మాత ఫోటో ఫ్రేమ్‌ను అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గుర్రం చైతన్య మొదలుపెట్టిన సైకిల్ యాత్ర విజయవంతం కావాలని, వరల్డ్ రికార్డ్ సాధించాలని ఆకాంక్షించారు. 600 రోజులలో 50 వేల కిలోమీటర్లు సైకిల్ యాత్ర విజయవంతం కావాలని ఆర్యవైశ్యుల ఆణిముత్యంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం సైకిల్ యాత్ర చేపట్టిన చైతన్య మాట్లాడుతూ తాను వరల్డ్ రికార్డులో సైకిల్ యాత్ర చేపట్టి 50 వేల కిలోమీటర్లు 600 రోజులలో పూర్తి చేసే విధంగా ముందుకు పోవడం జరిగిందని, తనకు అడుగడుగునా ఆర్యవైశ్యులందరూ ప్రేమ, ఆప్యాయతగా ఆహ్వానం పలకడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. తాను 2022 సంవత్సరం మే నెల 16వ తారీఖున సైకిల్ యాత్ర ప్రారంభించి 70 రోజులలో 7 రాష్ట్రాలలో 5380 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేశానని, 50 వేల కిలోమీటర్లు లక్ష్యంగా సైకిల్ యాత్ర చేపట్టేందుకు తాను బయల్దేరానని, తన యాత్రలో ప్లాస్టిక్ రహిత సమాజానికి స్వస్తి పలకాలని, ప్లాస్టిక్ వాడకం మంచిది కాదని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి గుడ్డ సంచులను వాడి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. అనంతరం సైకిల్ యాత్రగా వచ్చిన చైతన్యకు అవసరమైన అన్ని రకాల వసతులను రాఘవేంద్ర గ్రాండ్ ఫంక్షన్ హాల్ అధినేత యాదాళ్ళ జయసింహరాజు ఏర్పాటు చేయడం పట్ల పలువురు వారిని అభినందించారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగ 34వ వర్ధంతి



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 26 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి వద్ద వంగవీటి మోహనరంగ చిత్రపటానికి రాష్ట్ర తెలుగుదేశంపార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్, తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, జనసేన నాయకులు కొండేటి రమణ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రంగా చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహప్రసాద్ మాట్లాడుతూ మోహనరంగా బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని, సమాజ సేవలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారని అదేవిధంగా కులమతాలకతీతంగా మోహనరంగా చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మావిళ్ల సుబ్బరాయుడు, కూని చంద్రయ్య, కస్తూరి దినేష్, బిసి నాయకులు మండ్ల అమర్, హరితో పాటు జనసేనకు చెందిన కొండేటి రమణ, భాను, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం



రాయచోటి.డిసెంబర్ 26 ప్రభాతవార్త

అన్నదానం మహాదానం అని వైకాపా మైనార్టీ నేత బేపారి మహమ్మద్‌ఖాన్ అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ కార్యాలయం వద్ద జిల్లా నలుమూలల నుంచి సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమం అర్జీదారులకు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కా రినికై స్పందన కార్యక్రమం ద్వారా వారి సమస్యల పరిష్కారం అర్జీదారులు జిల్లా అధికారులకు సమర్పించేందుకు సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి రావడం జరుగుతుందన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రజలు భోజనం కోసం ఇబ్బందులు పడకూ డదన్న సదుద్దేశంతో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆదేశాలమేరకు అన్నదానం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, కౌన్సిలర్లు ఈశ్వర్ ప్రసాద్, నరసింహారెడ్డి, వైకాపా నాయకులు పల్లపు రమేష్, సుగవాసి శ్యామ్ తదితరులు

## ఘనంగా సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం



గాలివీడు.డిసెంబర్ 26 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్ట్ పార్టీ 98వ వ్యవస్థాపక ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గాలివీడులో మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని స్థానిక బస్టాండు ఆవరణంలో పార్టీ శ్రేణులు మధ్య జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై నిరంతరం పోరాడేది సిపిఐ పార్టీనేనన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో అగ్రగామిగా నిలిచిన ఘనత సిపిఐ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమణారెడ్డి, సహాయకార్యదర్శి కృష్ణమూర్తి, పుల్లయ్య, దీపక్, ఆదినారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, షేక్ ఖాదర్‌బాష, నాగయ్య, పెద్దకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలకు పాల్పడుతున్నవారు ఎంతటివారైనా సహించేది లేదు

**-బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తాం : ఎంపి**



టి.సుండుపల్లి.డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని బుర్రలదిన్నె పల్లి దళిత మహిళా రైతు లక్ష్మీదేవమ్మ భూమిలో గత రెండు వారాల క్రితం సుమారు 100 మామిడి చెట్లను నరికి వేసి అలాగే తన కంచెను పాడు చేసి భూ ఆక్రమణకు పాల్పడిన వారు ఎంతటివారైనా సహించేది లేదని ఇకపై నియోజక వర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి అలాగే సానుభూతితో స్పందించి ఆ పొలంలో మామిడి చెట్లు నాటుకోమని బాధిత మహిళకు తన సొంత డబ్బులు 150000 రూపాయలు బాధిత కుటుంబానికి ఇస్తూ ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని నియోజకవర్గ ఎంపిగా వారి రక్షణ తన భాధ్యత అని భరోసా ఇచ్చారని వైఎస్సార్‌సిపికి నష్టం వాటిల్లే ఎలాంటి సంఘటనలను ఉపేక్షించమని పార్టీ కార్యకర్తలు అందరు సమిష్టిగా వెళ్లి బాధిత మహిళకు ఈ నెల 27వ తేదీన నగదును సహాయ సహకారాలు అందజేయవలసిందిగా ఇంకా భవిష్యత్తులో ఏదైనా సహాయ సహకారాలు బాధిత మహిళ కుటుంబానికి అందిస్తానని భరోసా ఇచ్చారని మండల వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలను ఆదేశించినట్లు మండల కన్వీనర్ ఆనందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షురాలు వై.అజంతారాణి, ఉపమండలాధ్యక్షురాలు కె.రెడ్డెమ్మ, సయ్యద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లు పంపిణీ



సంబేపల్లి.డిసెంబర్ 26 ప్రభాతవార్త

సంబేపల్లి మండలం మోడల్ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ పాఠాలతో బంగారు భవిష్యత్తు సమకూరనున్నదని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్ అన్నారు. సోమవారం ఉదయం మోడల్ స్కూల్‌లో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సంబేపల్లి సర్పంచ్ అంచల రామచంద్ర, స్కూల్ కమిటి చైర్మన్ సుధీర్‌రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో వ్యయంతో విద్యార్థులు భవిష్యత్తు కొరకు ఈ ట్యాబ్‌లను అందజేసిందన్నారు. ఈ ట్యాబ్‌లను విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ఎంలో లక్కీ లక్ష్మణ్ సినీ హీరో సందడి



**కడప, డిసెంబరు 26 ప్రభాతవార్త :**

స్థానిక కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో లక్కీ లక్ష్మణ్ చిత్ర హీరో శ్రీ సయ్యద్ సోహెల్ ,దర్శకులు ఏఆర్ అభి వారి బృందం కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో ఈరోజు అనగా 26.12.2022 వ తేది సోమవారం నాడు సందడి చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు శ్రీ ఏ ఆర్ అభి మాట్లాడుచు చిత్రాన్ని సకుటుంబ సమేతంగా వీక్షించాలని చిత్రాన్ని ఈనెల 30వ తేదీన విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతులు శ్రీమతి డాక్టర్ శ్రీ వాణి గారు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి గారు ,చిత్ర సినీ హీరో సయ్యద్ సోహెల్ గారు ,దర్శకులు ఏ ఆర్ అభి గారు, వారి బృందం, కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ వీర శంకర్ గారు, సురేష్ బాబు గారు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిలో పంచాయతీ కేంద్రాన్ని వదలి అడవుల్లోనా కార్యాలయాలు ఏర్పాటు చేసేది?

**పోలిలో తెలుగుదేశం నేతల నిరసన**



పోలిలో ఇదేమిఖర్మ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు సుబ్బనరసయ్య తదితరులు

రాజంపేట అర్బన్, డిసెంబరు 26 ప్రభాతవార్త

రాజంపేట - నెల్లూరు ప్రధాన రహదారిలో ఉన్న పోలి గ్రామ పంచాయతి కేంద్రాన్ని విస్మరించి కొండల కింద కోట్లు ఖర్చు చేసి కార్యాలయాలు నిర్మించడం దారుణమని తెలుగుదేశంపార్టీ గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యనాయుడు ధ్వజమెత్తారు. సోమవారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పోలి గ్రామ పంచాయతిలో గ్రామస్థులతో కలిసి టిడిపి నేతలు పాల్గొన్నారు. పంచాయతి కేంద్రంలోని కార్యాలయాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి అక్కడ కొత్తవి నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైకాపా కీలక నేత రియల్ ఎస్టేట్ దందా కోసం పెద్దఎత్తున ప్రభుత్వ భూములు స్వాహా చేసి స్వలాభం కోసం ఇంటిచుట్టూ కార్యాలయాలు నిర్మించుకొంటున్నారని ఆరోపించారు. సచివాలయం, గ్రంథాలయం, పశువుల ఆసుపత్రి నియమిస్తున్నారని పేర్కొన్నారు. అందుకు అధికారులు సహకరించడం దారుణమన్నారు. పోలి పంచాయతి ప్రజలు ఈ వ్యవహారాన్ని వ్యతిరేకిస్తున్నా అధికార అధికారుల సహకారంతో బినామి సర్పంచ్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ గ్రామకమిటి అధ్యక్షులు కిచ్చగారి రామచంద్ర, రాష్ట్ర ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి మందా శ్రీను, క్లస్టర ఇన్‌చార్జి కొల్లు రెడ్డయ్యనాయుడు, ఒబిలి మల్లికార్జునరెడ్డి, కొండగారి వెంకటరమణ, పసుపులేటి పెంచలయ్య, కిచ్చగారి శంకరయ్య పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్దను సక్రమంగా నిర్వర్తించండి



వెంకటరెడ్డిపల్లె గిరిజన కాలనిల్లో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 26 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని వెంకటరెడ్డిపల్లె గిరిజన కాలనిలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వేకోడూరు శాసనసభయులు కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు పలు అంగన్వాడి కేంద్రాలను పరిశీలిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా చక్కటి జగనన్న గోరుముద్దను అంగన్వాడిలకు ఇచ్చే పోషక పదార్థాలను పరిశీలించి చక్కటి ఆహారాన్ని చిన్నారులకు అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బందితో పాటు పాలెంకోట చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదబాధితుడికి గ్రామ నాయకులు 40వేలు చేయూత

రామాపురం.డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని సరస్వతి పల్లి గ్రామానికి చెందిన రెడ్డెయ్య అనే వ్యక్తికి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఇతనికి ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరుచుకునేందుకు స్థానిక నాయకులు సర ్పంచ్ మునీర్‌బాష 10 వేలు, గ్రామ ఎంపిటిసి సూరం నాగభూషణమ్మ 20 వేలు, మైనార్టీ నాయకుడు ఖాదర్ వలి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక ప్రజలు బాధితునికి సాయం చేసేందుకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా పేదలకు సరుకులు పంపిణీ



బద్వేలు, డిసెంబరు 26 ప్రభాతవార్త :

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిటి పెన్నిధి అయిన వంగవీటి మోహన్ రంగా 34వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని శివా నగర్‌లో పేదలకు నిత్యావసర సరుకులు వితరణ చేశారు. ఒక్కో కుటుంబానికి నెలకు సరిపడా సరుకులు, బియ్యంతో పాటు ఇతర వస్తువులను వితరణ చేశారు. మోహన్ రంగా సేవలను అందరూ కొనియాడుతున్నారని, భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరూ సేవా ధృక్పథంతో పని చేస్తారని కాపు రాక్స్ సభ్యులు పందుగాయల వెంకట రమణ, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, శ్రీనివాసులు, పోలయ్య, టీచర్ శంకర్, తోటా రాము, వంశీ, సురేంద్ర, రామయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయాన్ని శాశ్వతంగా ఉండేలా చూడాలి

**- పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు డా॥ మీనాక్షి రెడ్డి**



మున్సిపల్ కమీషనర్, ఛైర్మెన్‌ను సత్కరించిన పెన్షనర్స్ సంఘం అసోషియేషన్ సభ్యులు.

బద్వేలు అర్బన్, డిసెంబరు 26 ప్రభాతవార్త :

పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్‌లో ఉండే ఏపి పెన్షనర్స్ సంఘం కార్యాలయ భవనాన్ని శాశ్వతంగా ఉండే విధంగా కృషి చేయాలని పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు డా॥ మీనాక్షి రెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యులు మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డికి మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా॥ మీనాక్షి రెడ్డి మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో వివిధ ప్రభుత్వ శాలలో పనిచేసే ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ఒక చోట కలిసి మెలిసి ఉండేలా ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, 2003 సంవత్సరంలో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని అప్పటి సర్పంచ్ పూల జయమ్మ ఉప సర్పంచ్ సింగసాని గురుమోహన్‌ను కలవడం జరిగిందని, పంచాయతీ అనుమతితో విశ్రాంత ఉద్యోగులు వాడుకోవచ్చని తెలిపారన్నారు. అప్పటి నుండి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని అత్యంత సుందరీకరణగా విశ్రాంత ఉద్యోగుల సహకారంతో భవనంలో అవసరమైన మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అయితే మున్సిపాలిటీ అయిన తరువాత భవనాన్ని విశ్రాంత ఉద్యోగులు శాశ్వతంగా ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఛైర్మెన్ మరియు కమీషనర్‌ను కలవడం జరిగిందన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమీషనర్, ఛైర్మెన్ రాబోవు మున్సిపల్ సమావేశంలో ఈ విషయంపై చర్చించి పెన్షనర్స్ సంఘం సభ్యులకు అనుకూలంగా తీర్మానం చేస్తామని తెలియజేసినట్లు వారు తెలిపారు. అనంతరం కమీషనర్, ఛైర్మెన్‌ను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కోశాదికారి గంగన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య, ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, రామసుబ్బారెడ్డి, మహబూబ్ సాహెబ్, యల్లారెడ్డి, కొప్పు శ్రీరాములు, గురుస్వామి, పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి, సుబ్బరాయుడు, చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

**అట్లూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త :**

మండలంలోని కుంభగిరి రేషన్ షాపును సోమవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేపట్టి 6ఎ కేసు నమోదు చేసినట్లు తహసీల్దారు శ్రీవాణి తెలిపారు. ఈ తనిఖీలో 90 క్వింటాళ్ళ బియ్యం వ్యత్యాసంతో పాటు కంది పప్పులోను వ్యత్యాసాన్ని విజిలెన్స్ అధికారులు ధృవీకరించినా అవి పంపిణీ జరిగాయని, మిషన్‌లలో నమోదు కాలేదని వివరించారు. ఈ తనిఖీలో విజిలెన్స్ సీఐ రెడ్డెప్ప, రెవిన్యూ సిబ్బంది సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్యాబ్‌ల ద్వారా నాణ్యమైన విద్య : ఎంపిపి సుధామాధురి



చిన్నమండెం.డిసెంబర్ 26 ప్రభాతవార్త

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికి ట్యాబ్‌ల ద్వారా నాణ్యమైన విద్య సమకూరనున్నదని ఎంపిపి సుధామాధురి పేర్కొన్నారు. సోమవారం ఉదయం మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన విద్య కోసం బైజూస్ పాఠాలతో కూడిన ట్యాబ్‌లను 8వ తరగతి విద్యార్థులకు వారికి బోధించే ఉపాధ్యాయులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ట్యాబ్‌ల ద్వారా క్లాస్ బయట కూడా ఒక రోజులో ఉన్న 24 గంటల పాటు విద్యార్థులు సబ్జెక్ట్‌ను నేర్చుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశబెట్టిన బైజూస్ సంస్థ ద్వారా విద్యార్థులకు సులభమైన పద్దతుల్లో విద్యాబోధన కార్యక్రమం నిర్వహించడం విద్యార్థులకు ఒకవరం లాంటిదని వారు అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుని చప్పిడి పద్మజ మాట్లాడుతూ 16500 లకు పైగా విలువగల ట్యాబ్, దాదాపు 15500 విలువగల బైజూస్ కంటెంట్‌తో కలిపి మొత్తం 32 వేలు విలువ చేసే ట్యాబ్‌లను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పిల్లలకు నష్టం కలిగించే కంటెంట్‌ను ఈ ట్యాబ్‌ల నుంచి తొలగించారని పిల్లలకు మంచి జరగాలనే ఈ సెన్సార్ కట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ ఎజాజ్‌అలీఖాన్, సర్పంచ్ నజీర్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులుకు ట్యాబ్‌లు పంపిణీ



సంబేపల్లి.డిసెంబర్ 26 ప్రభాతవార్త

బైజూస్ పాఠాలకు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి 8వ తరగతి విద్యార్థులకే కాకుండా వారికి బోధించే ఉపాధ్యాయులకు కూడా ట్యాబ్‌లను పంపిణీ చేసినట్లు సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం నాడు పాఠశాలలో 16500 లకు పైగా విలువగల ట్యాబ్, దాదాపు 15500 విలువగల బైజూస్ కంటెంట్‌తో కలిపి మొత్తం 32 వేలు విలువ చేసే ట్యాబ్‌లను తెలుగు, హిందీ ఉపాధ్యాయులుకు మినహా మిగతా 9 మంది ఉపాధ్యాయులుకు పంపిణీ చేశామన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా ట్యాబ్‌లు పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## బైజూస్ పాఠాలతో బంగారు భవిష్యత్తు



గాలివీడు.డిసెంబర్ 26 ప్రభాతవార్త

ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో చదివే విద్యార్థులందరికి బైజూస్ పాఠాలతో బంగారు భవిష్యత్తు సమకూరనున్నదని ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఎగువగొట్టివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ మల్లిఖార్జున నాయుడు, ఎంపిటిసి చిన్నపరెడ్డి తో కలిసి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య కోసం బైజూస్ పాఠాలతో కూడిన ట్యాబ్‌లను 8వ తరగతి విద్యార్థులకు వారికి బోధించే ఉపాధ్యాయులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ట్యాబ్‌ల ద్వారా క్లాస్ బయట కూడా ఒక రోజులో ఉన్న 24 గంటల పాటు విద్యార్థులు సబ్జెక్ట్‌ను నేర్చుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్‌రాజు, నరేంద్ర, శివారెడ్డి, శ్రీనివాసులు, బోధనేతర సిబ్బంది వినాయక రావ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రామాపురం.డిసెంబర్ 26 ప్రభాతవార్త

కర్నూలు చిత్తూరు 40వ జాయతీ రహదారిలోని రామాపురం మండలం బండపల్లి గ్రామం ఐరిస్ హోటల్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసి హైయర్ బస్ ఢీకొనడంతో మల్లేష్ (62) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్‌ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీస్ కథనంమేరకు ముద్దనూరు మండలం పెనికిలపాడు గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి తన కుమార్తె ఇంటికి రామాపురం మండలం పొత్తుకూరుపల్లికి బస్సు దిగి వెళుతుండగా రాయచోటి వైపు నుంచి కడప వైపు వెళ్తున్న ఆర్టిసి బస్సు ఢీకొంది. సంఘటనా స్థలానికి రామాపురం పోలీస్‌లు చేరుకుని గాయపడిని వ్యక్తిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్‌ఐ కొండారెడ్డి తెలిపారు. మృతునికి ఒక్క కుమారుడు, 5 మంది కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు. శవపరీక్ష నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు అప్పగించి ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కొండారెడ్డి తెలిపారు.

## ట్యాబ్‌లు విద్యార్థుల విద్య భవిష్యత్తుకు బంగారు బాటలు



రామాపురం.డిసెంబర్ 26 ప్రభాతవార్త

కుమ్మరపల్లి, నీలకంఠరావుపేట, కొండవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం 8వ తరగతి చదువుతున్న 82 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసినట్లు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షామీర్ బాష, సుజాత, శ్రీనివాసులు తెలిపారు. కుమ్మరపల్లి 27 మందికి, నీలకంఠరావుపేట 31 మందికి, కొండవాండ్లపల్లి 34 మందికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 8వ తరగతి విద్యార్థులకు సంబందించి ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశబెట్టిన బైజూస్ సంస్థ ద్వారా విద్యార్థులకు సులభమైన పద్దతుల్లో విద్యాబోధన కార్యక్రమం నిర్వహించడం విద్యార్థులకు ఒకవరం లాంటిదని వారు అన్నారు. ఈ కార్యక్రమ ంలో కుమ్మరపల్లి సర్పంచ్ ముక్కోటి భారతి, విశ్రాంతి విఆర్‌వో రామసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 31లోపు వాలంటీర్‌లకు దరఖాస్తు చేసుకోండి

రామాపురం.డిసెంబర్ 26 ప్రభాతవార్త

రామాపురం మండలంలోని నల్లగుట్టపల్లి రాచపల్లి గోపగుడిపల్లి గ్రామాలలో ఖాళీగా ఉన్న 4 వాలంటీర్ పోస్టులకు అర్హులైన వారు ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో హైదర్‌వలి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగుట్టపల్లి (ఓసి) (బిసి) జనరల్‌లకు గోపగుడిపల్లి (బిసి) మహిళా, రాచపల్లి (ఓసి) జనరల్‌కు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్హత 10 పాసై స్థానికంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో చేసుకున్న అభ్యర్థులు ఆ దరఖాస్తును ఎంపిడివో కార్యాలయంలో

## రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత.. ఇచ్చింది గోరంత : తులసిరెడ్డి



**వేంపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత కాగా.. ఇచ్చింది గోరంత అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్‌కు మూడు వరాలిచ్చిందని తులసిరెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయం అని చెప్పి మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ విభజన చట్టంలో సెక్షన్ 46(3) కింద కేంద్రం రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ఈ ప్యాకేజీ ఇవ్వాలని, రూ.24350కోట్లు ఇవ్వాల్సి ఉండగా పిల్లికిఇ భిక్షం వేసినట్లు కేవలం రూ.1750కోట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. 108సెక్షన్ 13వ షెడ్యూల్ కింద కేంద్రం రాష్ట్రానికి రూ.5లక్షల కోట్లు ఇవ్వాలని, కానీ ఎంగిలి మెతుకులు విదిల్చినట్లు రూ.2360కోట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. ప్రాంతీయ పార్టీలైన తెదేపా, జగన్ పార్టీలకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని నిలదీసి అడిగి సాధించుకునే దమ్ము లేదన్నారు. సీమాంధ్ర స్వర్ణాంధ్ర కావాలంటే రాష్ట్రాభివృద్ధి జరగాలంటే అదీ దమ్మున్న ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమని తులసిరెడ్డి అన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు తేజస్కూల్ విద్యార్థుల ఎంపిక



**వేంపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త :**

వేంపల్లెలోని తేజ హైస్కూల్ విద్యా ర్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ మహదేవరెడ్డి తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నవీన్, అంజి లు ఈనెల 18, 9 తేదీలలో విశాఖపట్నం మున్సిపల్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొని పార్టిసిపేషన్ పత్రాలు పొందారని తెలిపారు. తేజ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపడం పట్ల కరస్పాండెంట్ మహదేవరెడ్డి, హెడ్‌మాస్టర్ నాగేశ్వరమ్మ, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి



గూడూరు రామచంద్ర

**వేంపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గూడూరు రామచంద్ర ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర నాయీబ్రాహ్మణ సేవా సంఘం తన సేవలను గుర్తించి రెండోసారి జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించి ఉత్తర్వులను జారీ చేశారన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పటూరు బాలగురుస్వామి, కమిటి సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి నిరంతరం రాజీలేని పోరాటం చేస్తానని ఆయన చెప్పారు.